


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 10-08-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 329 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# పర్యాటకానికి కొత్త ఉత్సాహం

- అరుకులో హెలీ టూరిజం
- కూచిపూడి తర్వాత థింసాకు ప్రాధాన్యత
- లంబసింగి, దల్లాపల్లిలో రిసార్టుల ఏర్పాటుకు కృషి
- ఎకో టూరిజం, ఆర్గానిక్ సేద్యానికి తోడ్పాటునందిస్తాం
- ప్రపంచ ఆదివాసీ దినోత్సవాలను ప్రారంభించిన
- గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబు

విశాఖపట్నం/అరకుః ప్రకృతి అందాలతో అలరారే అరకును నవ్య అరకుగా నాంది పలికేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర గవర్నర్ ఇఎస్ఎల్. నరసింహన్ పిలుపునిచ్చారు. బుధవారం అరకులో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రితో పాటు గవర్నరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ నరసింహన్ మాట్లాడుతూ అరకు పర్యాటకాభివృద్ధికి శాశ్వత ప్రాతిపదికన క్రాఫ్ట్ బజార్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. సేంద్రీయ ఎరువులతో పండించే కాఫీ, పసుపు, మిరియాలకు గొప్ప డిమాండ్ వుందని వాటిని ప్రముఖ ఆదాయ వనరులుగా గిరిజనులు మలచుకోవాలన్నారు. ప్రకృతి సంపదలతో గిరిజనులు వున్నారని, గిరిజన ప్రాంతాల్లో వైద్య, విద్య, ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విశాఖ జిల్లా అరుకు ప్రాంతంలో హెలీ టూరిజంను అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖ జిల్లా అరకు నియోజకవర్గంలో ప్రభుత్వం తరువాయి 7లో




## స్మరించుకోవాలి

■ క్విట్ ఇండియా జరిగి 75 ఏళ్లు
■ లోక్‌సభలో ప్రధాని మోదీ



దిల్లీ: జాతిపిత మహాత్మాగాంధీ ఉద్యమాలతోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం జరిగి నేటికి 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. జీవితంలో తరువాయి 2లో

## రాజకీయాలకు దూరం కావడం బాధగా ఉంది



హైదరాబాద్: రాజ్యసభలో అర్థవంతమైన చర్చ జరిగేలా సభను నడిపిస్తానని.. దీనికోసం సర్వే పల్లి రాధాకృష్ణన్, హిదయతుల్లా, జాకీర్ హుస్సేన్ సభను నడిపిన తీరును అధ్యయనం చేస్తున్నట్లు ఉప రాష్ట్రపతిగా తరువాయి 2లో



## చైనాలో భారీ భూకంపం

13 మంది మృతి

60 మందికి పైగా గాయాలు

రెక్టర్ స్కేల్‌పై 7గా నమోదు

వార్త 8లో..

## డిప్యూటీ కలెక్టర్‌గా సింధు

గొల్లపూడిలో బాధ్యతల స్వీకరణ

వార్త 8లో..



# నంద్యాలను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతా

### రైతు నగర్ రోడ్ షోలో వైకాపా అధినేత జగన్

నంద్యాల: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నంద్యాల ఉప ఎన్నిక ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బుధవారం ఆయన నంద్యాల మండలం రైతునగర్‌లో రోడ్ షో నిర్వహించారు. వైఎస్ జగన్ రాకతో రైతునగర్ జనసంద్రంగా మారింది. పార్టీ కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ... మీ అందరి దీవెనలు, ఆశీస్సులు వైఎస్ఆర్ సీపీకి ఉండాలి. పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డికి మద్దతు తెలపాలి. ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్నది నంద్యాల ఉప ఎన్నిక. నంద్యాల తరువాయి 2లో







కోటబోమ్మాళి మండలం కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

## ఘనంగా సినీ హీరో మహేష్‌బాబు
# 43వ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం: సినీ రంగంలో రజనీకాంత్ తర్వాత ఎక్కువ మొత్తంలో పారితోషకం తీసు కుంటున్న మహేష్‌బాబు నిజజీవితంలో కూడా హీరోవేనని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ కొనియాడారు. మహేష్‌బాబు 43వ జన్మదినం సందర్భంగా వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం కృష్ణ, మహేష్‌బాబు సిటీవైడ్ దుర్గా సత్యనారాయణ, గాజుల వెంకటరావు ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వాసుపల్లి హాజరై ధియేటర్ మేనేజర్లు వెంకటేశ్వర ధియేటర్ మేనేజర్ సాంబశివరావు, లీలామహల్ మేనేజర్ అనంత్, జ్యోతి ధియటర్ మేనేజర్ శంకరరావు, శ్రీ బాలాజీ ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్ ప్రొప్రైటర్ సురేష్ రెడ్డికి ఘనంగా సత్కరించి, మెమెంటోలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఫ్యాన్స్ ఐక్యంగా ఉంటూ సమాజసేవకు పలు సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ వారి అభిమానాన్ని చాటు కుంటు న్నారన్నారు.

అదేవిధంగా ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమన్నారు. సంవత్సరానికి వస్తున్న 51 కోట్లు రూపాయల్లో 30శాతం సమాజ సేవకు ఖర్చు చేయడం మహేష్‌బాబుకు వున్న గొప్ప మనస్సుకు నిదర్శనమన్నారు.

ఈ కార్యక్రమంలో గాజువాక కృష్ణ, మహేష్ ఫ్యాన్స్ చిట్టి అప్పారావు, జెర్రపోతుల ప్రసాద్, పైడిరాజు, ఆసిన్, శోభనాధ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుపల్లి గ్రామంలో సీమంతాలు, అన్నప్రసరణ



సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : చెట్టుపల్లి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సీమంతాలు, అన్నప్రసరణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసి డిఎస్ సిడిపిఒ ఎం.శ్రీకళ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టాలన్నారు. శిశు వులకు తల్లిపాలతో పాటు మరే ఇతర పదార్థాలు, ప్రీలాక్టియల్ ఫీడ్స్ ఇవ్వకూడదన్నారు. ముర్రు పాలు పిల్లల యొక్క జీర్ణాశయాన్ని శుభ్రపరు స్తాయన్నారు. తల్లిపాలు శ్వాసకోశ వ్యాధులు అలర్జీ, అస్తమా చర్మవ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఒ రమణి, గ్రామ సర్పంచ్ ముత్యాల వెంక య్యమ్మ, సూపర్‌వైజర్ జ్ఞానేశ్వరి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఆలమూరులో కొనసాగుతున్న కాపు నిరసనలు



ఆలమూరు : ఆలమూరులో కొనసాగుతున్న కాపు నిరసన కార్యక్రమాలు. కాపు ఉద్యమంలో భాగంగా మండల కేంద్రం ఆలమూరులో శ్రీకృష్ణదేవరాయ కాపు అభ్యుదయ సంఘం మండల అధ్యక్షుడు వైయస్సార్‌సిపి రాష్ట్ర సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో బుధవారం కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్ధతుగా పెద్ద ఎత్తున కాపునాయకులు పాల్గొని అర్ధనగ్న ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు కాపులను బి.సి.లలో చేరుస్తానని యిచ్చిన హామీని నిలబెట్టుకోవాలనే నినాదాలతో స్థానిక రథం వీధిలోని రంగా విగ్రహం వద్ద నుండి ప్రధాన వీధులు గుండా నినాదాలు చేస్తూ అర్ధనగ్న ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ కాపు అభ్యుదయ సంఘం గ్రామ అధ్యక్షుడు చల్లా సత్యనారాయణ (నానాజీ), కార్యదర్శి ఎలుగుబంట్ల సాయిబాబు, పురుషోత్తం వీర్రాజు, వెంపల సత్తిబాబు, కాసాని అన్నవరం, బరంపురం శ్రీనివాసు, సామంతుల నాని, చల్లా భూషణం, కొటికలపూడి నాని, గోపిశెట్టి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లాజీ నుంచి హిజ్రాలకు
# బెదిరింపు కాల్స్

విశాఖ క్రైం : అనూష హత్యకేసులో నిందితుడైన ఎల్లాజీ ఆగడాలు మితిమీరుతున్నాయి. బెదిరింపు ఫోన్ కాల్స్ చస్తున్నారు. చంపేస్తామని హిజ్రాలను బెదిరిస్తున్నారు. మిమ్మల్ని ఎవరినీ వదలమనీ, ఎక్కడున్నారో చెప్పండంటూ ఫోన్ చేసి చంపేస్తామంటూ హిజ్రాలకు ఎల్లాజీ, కిషోర్ హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీస్ కమిషనర్ యోగానంద్‌కు కూడా హిజ్రాలు ఫిర్యాదు చేయనున్నారు. రెండేళ్ల క్రితం జరిగిన అనూష హత్య వెనుక సూరాడ ఎల్లాజీ పాత్ర వుందని తెలియడం పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఎల్లాజీ కండిషనల్ బెయిల్‌పై బయటకు వచ్చాడు. ఎల్లాజీతో పాటు కిషోర్ కూడా అతని వెంటే వున్నారు. ఎల్లాజీపై కఠిన చర్యలు తీసుకోవాలని హిజ్రాలు డిమాండ్ చేస్తున్నారు. తన దగ్గర ధనబలంతో ఏదైనా చేస్తాడని, ఎక్కడున్నారూ, చంపేస్తానని బెదిరింపులు వస్తున్నాయని హిజ్రాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమందరికి ప్రాణహాని వుందని, ప్రాణ రక్షణ కల్పించి నిందుతుడి ఎల్లాజీ, కిషోర్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు మొరపెట్టుకున్నారు.

## బృహత్ ప్రణాళికా పనులపై
# సమీక్షా సమావేశం



భీమునిపట్నం: జోనల్ కార్యాలయంలో కమిషనర్ ఛాంబర్‌లో బృహత్ ప్రణాళికా పనులపై సమావేశం జరిగింది. ఇందులో జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు, ఎసిపి ఉమామహేశ్వరరావు, విశాఖపట్నం ఉడా మరియు లియా అసోసియేట్స్ డిప్యూటీ ప్లానర్లు ఎస్.రాజ్యలక్ష్మి, సాహు, పృధ్వీ పాల్గొన్నారు. గత అధ్యాయనాల సమీక్ష, ప్రణాళికలు మరియు ప్రస్తుత విధానాలు, అనేక రంగాల్లో సర్వేలు మరియు విచారణ చేపట్టడం, ప్రస్తుత పరిస్థితుల సర్వే, పరిణామం దృష్టి, భావణ ప్రణాళికలు, ప్రాథమిక బృహత్ప్రణాళికా తయారీ, ప్రజా అభ్యంతరాలు, సూచనలు అలాగే 12,23, 24 మాస్టర్ ప్లాన్ రోడ్‌ల విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భీమిలి, తగరపువలస, టీడీపీ జోన్ అధ్యక్షులు గంటా నూకరాజు, కొప్పల రమేష్, రవ్వ, వెంకటరావు, బి.వెంకటరావు, కె.కామేష్, డక్కన్ శ్రీను, కంటభుక్త సునీత, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లయిన్స్ క్లబ్ సేవలు
# అభినందనీయం

గరివిడి: సమాజానికి శ్రీరామ్ లయిన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని లయిన్స్ జిల్లా గవర్నర్ డి.ఎస్.ఎస్.వి.వర్మ అన్నారు. గరివిడిలో ఫేకర్ అతిధి గృహంలో క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఇందులో ముఖ్య అతిధిగా పాల్గొన్న వర్మ మాట్లాడుతూ ఉమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెంటర్‌ను ఈ క్లబ్ దత్తత తీసుకోవడాన్ని అభినందించారు. పదవి అనేది గౌరవం కాదు అని బాధ్యత అని ప్రతీ ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు.

లయిన్స్ క్లబ్‌ల రీజనల్ చైర్మన్‌గా ఎంపికైన టి. కమలాకరరావు, శ్రీరామ్ లయిన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఎంపికైన టి.వి.రమణ రావు తదితరులచే ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫేకర్ సి.ఈ. ఎమ్.ఎస్.శర్మ, జీఎమ్, కె.వి.ఎస్. ఎస్.ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు

గరివిడి: శ్రావణ మాసం సందర్భంగా గర్భాం రోడ్డులో గల కన్యకా పరమేశ్వరీ ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. 102 నుండి స్త్రీలచే 1010 గాజులతో అర్చన, కుంకుమతో పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జాడ కన్నబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలో ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు ఎస్. వెంకట్రాజు, వి.వి.ఎస్.ఎస్.గుప్త, దుర్గ జగన్నాధరావు, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎమ్ఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం

ఆలమూరు : ఆలమూరు మండలంలోని గ్రామాలలో తొమ్మిది నెలల నుండి 15 సం॥లు చిన్నారులందరికీ టీకాలు వేసే (ఎమ్.ఆర్. వ్యాక్సిన్) కార్యక్రమం బుధవారం 3వరోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు డా॥ సుమలత, డా॥ సుదర్శన్‌బాబుల పర్యవేక్షణలో సిబ్బంది ఈ టీకాలు వేసారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు ఈ వ్యాక్సిన్‌వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఎ.ఎన్.ఎమ్.లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### మొదటి పేజీ తరువాయి

## రాజకీయాలకు దూరం కావడం బాధగా ఉంది

ఎన్నికైన వెంకయ్య నాయుడు తెలిపారు. హైదరాబాద్ సోమాజీ గూడలోని ఓ హోటల్‌లో విలేకరులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి ప్రమాణస్వీకారానికి ముందు ఇదే తన చివరి పాత్రికేయ సమావేశమని చెప్పారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నన్ను ప్రతిపాదించగానే ఉద్వేదానికి గురయ్యా. 20 ఏళ్లుగా ఎంపీగా పనిచేసిన వ్యక్తి ఉపరాష్ట్రపతి కావడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. ఇకపై పార్టీ కార్య కలాపాలకు దూరంగా ఉండాలంటే బాధగా ఉంది. ఇకపై రాజకీయాలు మాట్లాడను. ప్రజా జీవితంలో దేశానికి అవసరమైన విషయాలపైనే మాట్లాడతా. దేశాభివృద్ధే అజెండాగా ఉంటాం. నేను ఇప్పటి వరకు దేశంలోని 623 జిల్లాల్లో పర్యటించాను. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల్లో కనీసం 20 సార్లైనా పర్యటించాను. రాజకీయ నేతలు ప్రజల్లో ఉంటేనే రాణిస్తారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, కిషన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంచి పరిణామాలను స్మరించుకోవాలి

మంచి పరిణామాలను స్మరించుకోవాలని, క్విట్ ఇండియా ఉద్యమం వంటి ఘటనల గురించి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన ఆందోళనలను ఆంగ్లేయులు వూహించలేదు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ సహా ఎందరో నాయకులు జైలు జీవితం గడిపారు. ఎన్నో బలిదానాలు జరిగాయి. సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హిందుఫౌజ్‌ను స్థాపించి పోరాటం చేశారు. గాంధీజీ సందేశాలను అందుకుని చిన్నా, పెద్దా అంతా ఏకమయ్యారు. స్వాతంత్ర్యం సాధిద్దాం లేదా చనిపోదాం అని గాంధీజీ పిలుపునిచ్చారు అని మోదీ గుర్తుచేశారు. 2022 నాటికి నవ భారత్ నిర్మించేందుకు అందరం కృషి చేయాలన్నారు.

అంతేగాక గాంధీజీ ఆశయాలను సాకారం చేసేందుకు అందరం కలిసికట్టుగా ఉండాలని మోదీ పిలుపునిచ్చారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసి చూపించాలన్నారు. మరోవైపు అహింస, అవినీతి వంటి అంశాలను కూడా మోదీ ప్రస్తావించారు. దేశాభివృద్ధికి అవినీతి అడ్డుకట్టగా మారిందని అభిప్రాయపడ్డారు. జీవన విధానంలో నియమ నిబంధనలు అతిక్రమిస్తే అది హింసను ప్రేరేపిస్తుందన్నారు. ఇటీవలి కాలంలో చిన్న చిన్న కారణాలే హింసాత్మక ఘటనలకు దారితీస్తున్నాయన్నారు. కొందరు ఆందోళనల పేరుతో ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసి నష్టాన్ని కలిగిస్తున్నారని, చట్టాన్ని ఉల్లంఘించి హింసకు పాల్పడుతున్నారని మోదీ అన్నారు.

## నంద్యాలను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతా

ఉప ఎన్నిక జరగకపోయి ఉంటే మంత్రులు నంద్యాలలో తిష్ట వేసేవారా?. చంద్రబాబు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రుణమాఫీ, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామన్నారు. జాబు రావాలంటే బాబు రావాలన్నారు.

అబద్ధాలతో చంద్రబాబు అందరినీ మోసం చేశారు. చంద్రబాబులా మోసం చేయడం నాకు చేతకాదు. ఆయనలా నాకు అబద్ధాలు చెప్పడం రాదు. చంద్రబాబులా అబద్ధాలు చెప్పి ఉంటే ఆ స్థానంలో నేనే ఉండేవాడిని. ప్రతి పార్లమెంట్‌ను ఒక జిల్లా చేస్తూ 25 జిల్లాలు చేయబోతున్నాం. నంద్యాలను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతాం. ఇచ్చిన హామీని తప్పకుండా అమలు చేస్తాం. ఏడాదిన్నరలో కురుక్షేత్ర యుద్ధం రాబోతుంది. నంద్యాల ఉప ఎన్నికలో వేసే ఓటు ఆ మహా సంగ్రామానికి నాంది పలకాలి. అందరికి ఉపయోగపడేలా నవరత్నాలను మనం ప్రకటించుకున్నాం. నవరత్నాలను ప్రతి ఇంటికి చేరాలి.

కేసీ కెనాల్‌లో నీరు లేక సతమతమవుతున్నారు. చంద్రబాబుకు చూపించి అడగండి. ఆయన నోట్లో నుంచి ఒక్క నిజం కూడా రాదు. చంద్రబాబుకు ఒక ముని శాపం ఉంది. నిజం చెబితే ఆయన తల వెయ్యి ముక్కలవుతుందట. నంద్యాలలో ధర్మానికి ఓటు వేస్తారనే సంకేతం అందరికీ వెళ్లాలి అని కోరారు. వైఎస్‌ఆర్ సీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డికి ఓటు వేయాలంటూ ఆయన పిలుపునిచ్చారు. కాగా వైఎస్ జగన్‌ను చూసేందుకు వచ్చిన మహిళలను ఆయన వాహనం దిగి పలకరించారు.

# వైభవంగా జాలాది పురస్కారాలు ప్రదానం

**- ప్రతిష్ఠాత్మక పురస్కారాలందజేసిన మంత్రి గంటా, ఎమ్మెల్యేలు, సినీ ప్రముఖులు**



విశాఖపట్నం : సుప్రసిద్ధ సినీ గేయ రచయిత రంగస్థల ప్రయోక్త 'కళాప్రపూర్ణ' డాక్టర్ జాలాది 86వ జయంతి వేడుక డాక్టర్ జాలాది కళాపరిషత్, ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా బుధవారం వారం సాయంత్రం సిరిపురంలోని వుడా చిల్డ్రన్ ఎరీనాలో ఘనంగా నిర్వహించాయి. ప్రఖ్యాత సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, సుప్రసిద్ధ ప్రజాకవి, గాయకుడు గోరటి వెంకన్న ఈ పురస్కారాలందుకున్నారు. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, వంగలపూడి అనిత , సెంచూరియన్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య జీఎస్ ఎన్ రాజు, ఆంధ్ర విశ్వకళాపరిషత్ రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమా మహేశ్వర రావు, జాలాది కవి సతీమణి జాలాది ఆగ్నేశమ్మ తదితర ప్రముఖుల చేతులమీదుగా ఈ పురస్కార ప్రదానం అంగరంగ వైభవంగా జరిగింది. జాలాది జాతీయ పురస్కారంగా 30వేల రూపాయల నగదు, దుశ్శాలువ, పుష్పమాలతో ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత అలనాటి సినీ కథానాయకి యమున, టీవీ, సినీ కళాకారులు ప్రవీణ్ చంద్ర, మధుప్రకాష్, శ్రీ కృష్ణ కౌశిక్, నంద కిషోర్, ప్రియాంక, సత్య సమీర, స్వప్న, రోహిణి తదితరులకు జాలాది ఆత్మీయ సత్కారాలు అందజేశారు.

ఈ కాలపు మహాకవి గోరటి వెంకన్నతోపాటు తనకు జాలాది జాతీయ పురస్కారం అందజేసిన జ్యూరీ కమిటీకి వినమ్ర నవస్కారంతో డాక్టర్ సుద్ధాల అశోక్ తేజ కృతజ్ఞతలు తెలియజేశారు. తన తర్వాత సినీ రంగంలో రాసే వారసుడు ఎవరో అని ఆలోచించాను. ఇప్పుడు సుద్దాల వచ్చాడని విజయవాడ సభలో జాలాది తన 'కలం' బహుమతిగా ఇచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. జాలాది రచనలు అద్భుతం, అనితర సాధ్యం... పుణ్య భూమి నాదేశం ఆయన కలానికి అద్భుతమైన పాళీకి సుద్దాల సలాం కొట్టారు. తాను రాసిన అన్ని పాటల్లోనూ ఆలోచనల ప్రవాహం ఆశువుగా రాయగల ఏకైక కవి సామ్రాట్ జాలాది అని కొనియాడారు. జాలాది, కొసరాజు సినీ జగత్తులో రాజులు రారాజులు వారి దారుల్లో రాస్తూ 23 సంవత్సరాలుగా జాలాదిని స్ఫూర్తిగా తీసుకున్నానన్నారు.

మాకన్నా ముందు రాసిన, మా సమకాలిక కవులే మాకు ప్రాణంమన్నారు. శాస్త్రవేత్త న్యూటన్ అన్న మాటల్ని గుర్తు చేశారు. మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, వంగలపూడి అనిత తమ అభిప్రాయాలు పంచుకున్నారు.



# సుద్దాల ఆశోక్ తేజ, గోరేటి వెంకన్నలకు సిఐటియు అభినందనలు





విశాఖపట్నం : జాలాది జాతీయ అవార్డు గ్రహీలుగా ఎంపికై అవార్డు స్వీకరణకు నగరానికి వచ్చిన ప్రముఖ సినీ గేయరచయిత సుద్దాల అశోక్ తేజ, జానపద ప్రజా కవి గోరేటి వెంకన్నలకు సిఐటియు అభినందనలు తెలియజేసింది. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్‌లు స్వయంగా వారిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. అభ్యుదయ భావాలు కలిగిన వీరిని భవిష్యత్తులో కార్మికులు, కష్టజీవులు, పేదల సమస్యలపట్ల వారి పదునైన కలంతో గేయాలని వ్రాయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి వారి స్పందిస్తూ కార్మికోద్యమాలపట్ల మాకు అపారమైన గౌరవ భావాలు వున్నాయని తప్పకుండా కార్మికులు, కష్టజీవుల సమస్యలపై ప్రాధాన్యతనిచ్చి ఉద్యమాలకు తమ వంతు చేయూతని అంది స్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి విశాఖ,నగర నాయకులు దండు నాగేశ్వరరావు, సుభాషిణి పాల్గొన్నారు.

## ఐఏఎస్ఇలో
# 'ఇండియా యంగెస్ట్ కంట్రీ ఇన్ ది గ్లోబ్ & హెచ్ఐవి/ఎయిడ్స్' పై సెమినార్




విశాఖపట్నం : ఆంధ్రాయూనివర్శిటీ ఐ.ఏ.యస్.ఇ.లో డా॥.టి.షారోన్ రాజు, స్టూడెంట్స్ అఫైర్స్ అసోసియేట్ డీన్ అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో షారోన్ రాజుగారు పద్మశ్రీ ఆచార్య డా॥కూటికుప్పల సూర్యారావునుసభాముఖంగా పరిచయం చేస్తూ...వారి యొక్క అనుభవాలను తెలియజేసారు. తదుపరి ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదుగుతున్న యువదేశంగా అభివర్ణించారు. ఇటువంటి ఉన్నతమైన దేశంలో ఇప్పటికి ఎయిడ్స్ మహమ్మారి పట్టిపీడిస్తుందని, దీనికి సంబంధించిన అన్ని విషయాలు అవగాహన చేసుకోవడం ద్వారా మాత్రమే ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు పరిష్కారమ మార్గమని తెలిపారు. ఎం.ఇడి మరియు బి.ఇడి., విద్యార్థులను ఉద్దేశించి, ఎయిడ్స్ మరియు హెచ్.ఐ.వి.కి సంబంధించిన వివిధ విషయాలను కూలంకషంగా వారితో చర్చించి భారతదేశంలోను మరియు ఆంధ్రప్రదేశ్‌లోను హెచ్.ఐ.వి. ప్రాభల్యం ఏ స్థాయిలో ఉందో వివరిస్తూ అత్యంత జాగురుకతతో ఉండాలని సూచించారు. ఎయిడ్స్ గురించి సంగతులు మీద్వారా మాత్రమే సమాజానికి చేరితే, అత్యంత ప్రభావంతంగా ఎయిడ్స్ నిర్మూలన చేయవచ్చును. ఎయిడ్స్ ఉందన్న విషయాన్ని దాయడం అత్యంత ప్రమాదకరమైన విషయం. దీనిని తెలియజేయడం ద్వారా వ్యక్తి 80సంవత్సరాల వరకు అత్యంత తక్కువ ఖరీదు కల్గిన మందులతో జీవించే అవకాశం కలుగు తుందని తెలిపారు. యువతైన మీరే దేశాన్ని అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఉందని, దీనికోసం మీరు నిరంతర దీక్ష బూని సాధించాలని కోరారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా॥షారోన్ రాజుగారు మాట్లాడుతూ..దేశం అభివృద్ధి చెందాలంటే అది కేవలం చదువుకున్న విద్యార్థుల ద్వారా మాత్రమే సాధ్యమని, శక్తివంతమైన వనరులను సృష్టించే ఆయుధమని ప్రపంచంలో భారతీయ ఖ్యాతి మీద్వారా మాత్రమే సాధించవచ్చని తెలిపారు.

తద్వారా స్వచ్ఛ సమాజంకి బాటవేయడానికి ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఏ.యస్.ఇ. ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్.రంగనాథన్, ఆచార్య ఆర్.శివప్రసాద్, డా॥మదన్‌మోహన్, డా॥నాగరాజకుమారి మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారని డా॥షారోన్ రాజు తెలిపారు.

## కస్తూర్బా బాలికల పాఠశాలను
# ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి గంటా



అనంతగిరి మండలంలో గల కస్తూర్భా బాలికల పాఠశాలను మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు, లాలం భవాని భాస్కర్, అరకు సర్వేశ్వరరావు సందర్శించారు. ఆకస్మిక తనిఖీ చేయడం ద్వారా స్కూల్‌లో క్వాలిటీ పెంచాలని మంత్రివర్యులు భావించారు. స్కూల్‌లో పదవతరగతి విద్యార్థుల సంఖ్య మిగిలిన సంవత్సరాల కన్న 2016-17లో తక్కువగా వుండడం గురించి ఆరా తీశారు. ఫర్నీచర్ లేకపోవడం చూసి కస్తూర్భా స్కూల్‌లో రాష్ట్రంలో గల అన్ని స్కూల్ ఫర్నీచర్. మొదటగా అన్ని క్లాస్‌రూమ్‌లకు ఫ్యాన్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. స్కూల్‌లో మంచినీటి కొరత కారణంగా జెడ్పీ నిధుల నుండి ఏజెన్సీలో వున్న అన్ని మండలాల్లో బోర్‌వెల్ ఏర్పాటు మరియు ఆర్వో ప్లాంట్‌కి మంజూరు చేశారు. వంటశాల, బాత్‌రూంలను తనిఖీ చేశారు. క్వాలిటీ ఫుడ్ పెట్టాలని, పిల్లలకి ఆరోగ్య చెక్‌అప్‌ని చేయించాలని డిఎం&హెచ్‌ఓకి ఆదేశించారు.



**37వవార్డు లో ఇందిరానగర్- 1లో బుధవారం కొండవాలు ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులు, సుమారు పంతొమ్మది లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. రక్షణ గోడలు, కాలువలు మరియు సి.సి.రోడ్లుకు భారతీయ జనతా పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ కన్వీనర్ సురేష్ సోమయాజులు, వార్డు అధ్యక్షులు కొరిబిల్లి విజయ్ మరియు తెదేపా అధ్యక్షులు గంకల అప్పారావు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.**

# గ్రంధాలయ శాస్త్రానికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి డా.రంగనాధన్



గాజువాక: గ్రంధాలయ శాస్త్రానికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు పద్మశ్రీ డా.ఎస్.ఆర్.రంగనాధన్ అని ప్రముఖ న్యాయవాది జి.కె. విశ్వ నాధరాజు అని అన్నారు. బుధవారం మల్కాపురం శాఖా గ్రంధాలయంలో పద్మశ్రీ డా.ఎస్. ఆర్.రంగనాధన్ 125వ జయంతిని ఘనంగా నిర్వ హించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ప్రముఖ న్యాయవాది జి.కె. విశ్వనాధరాజు పాల్గొని మాట్లాడుతూ గ్రంధాలయ శాస్త్రంలో విప్లవాత్మక విధానాలు ప్రవేశ పెట్టి గ్రంధాలయాభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసారన్నారు. షిరసం కార్యదర్శి సుంకర చలపతి రావు మాట్లాడుతూ రంగనాధన్ గ్రంధాలయ శాస్త్రానికి పంచసూత్రాలను అందించారని అన్నారు. ఆయన చేసిన సేవలను గ్రంధాలయ పాఠకులు మరువలేరని అన్నారు.గ్రంధాలయాధికారి అజయ్ కుమార్ అధ్యక్షతన జరి గిన ఈ కార్యక్రమంలో పెంటకోట అప్పల నాయుడు, బి.సత్యనందరావు, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ వేలంలో సింహాద్రినాధునికి రూ.1.29 కోట్లు ఆదాయం



సింహాచలం : సింహాద్రినాధుని ఖజాలో రూ.1,00,29,999/- కోటి రూపాయలకు ఆదాయం సమకూరింది. కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ ఆదేశాల మేరకు సమక్షంలో బుధవారం జరిగిన బహిరంగ వేలంలోసింహాద్రినాధునికి కోటి రూపాయిల ఇరువది తొమ్మిది వేల తొమ్మిది వందల తొంబై తొమ్మిది రూపాయిలలు ఆదాయం లభించిందని కార్యనిర్వాహణాధికారి తెలిపారు . .బహిరంగ వేలంలో కొండపైన కొబ్బరికాయలు కాయలకు రూ. 70 లక్షల 3వేల రూపాయిల ఆదాయం , సెల్ ఫోన్స్ , కెమెరాలు భద్రపరచుటకు రూ. 2,00,999/-లు లాలం రాంబాబు అనే వ్యక్తి సొంతం చేసుకున్నారు, అదేవిధంగా శ్రీనివాసనగర్ లో ఉన్న కళ్యాణమండపంకు సంవత్సరానికి రూ.2,55,000/- బోర కృష్ణారెడ్డి , కొండక్రింద ఉన్న క్యాంటిన్ 1నెం రూ. 58,000/- కళ్యాణ్, క్యాంటిన్ నెం2 కు రూ. 58,200/-లు పాలవలస ఈశ్వరరావు, వరహాపుష్కరిణి వద్ద కొబ్బరికాయలు, కలశలు, పూజాసామాగ్రి అమ్మెందుకు రూ. 1,29,999/- స్థానికులు , పైడితల్లమ్మ వారిగుడి వద్ద కొబ్బరి, చీర జాకెట్ ముక్కలు వాసులు చేసుకొనుటకు రూ. 85,000/- మెంటి సురేష్ , మొదలగునవి కలసి సింహాద్రినాధుని ఖజానాకు కోటి రూపాయిలు ఆదాయం సమకూరినట్లు సహాయ కార్య నిర్వాహణాధికారి ఎంవికె ఆచార్యులు, గుమస్తా రాజ్యలక్ష్మి తదితరులు తెలిపారు.

దేవస్థానం వారి షరతుల ప్రకారం అధికంగా వసులు చేసినా టెండరు రద్దుపరచడం జరుగుతుందన్నారు. అలాగే హెచ్చుపాట పాడిన వారుబహిరంగవేలం తేదీ నుండి వారం రోజుల్లో పాట పాడిన మొత్తంలో 1/3వంతు మొత్తాన్ని చెల్లించాలి. అదేవిదంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు మిగిలిన బకాయిని దేవస్థానం వారు అప్పగింత పత్రం అందించే సమయంలో సగం మొత్తంను, మిగిలిన సగబాగ మొత్తం ఆరు నెలల్లో బకాయి చెల్లించాలి అని కార్యనిర్వాహణాధికారి హెచ్చుపాటదారునికి వివరించారు. ఇది ఇలా ఉండగా కొందరు పాటదారులు, ఉద్యోగస్తులు, స్థానికులు కార్యనిర్వాహణాధికారి వారిని మేము కోరుకునేది ఏంటంటే దయచేసి ఒక్కసారి ప్రత్యక్షంగా లీజులకు సంబందిచిన పుస్తాకాలను, రశీదులను క్షుణ్ణంగా పరిసిలిస్తే అధిక మొత్తంలో అవకతవకలు బయటపడే అవకాశం ఉందని అంటున్నారు. అలా చేస్తే అటు దేవుని ఆదాయానికే కాకుండా, పాటదారులకు, భక్తులకు చాలా న్యాయం చేసేవారౌతారంటున్నారు.

బహిరంగవేలంలో సహాయ కార్య నిర్వాహణాధికారులు ఎంవికె ఆచార్యులు , ఆర్వివిఎస్స్ ప్రసాద్, సత్యవతీదేవి, సూపరిండెంట్ పద్మజ, సీనియర్ గుమస్తా రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగాయి .

## కోరమండల్ పెర్టిలైజర్ కాలనీలో
# తడి-పొడి చెత్త పై అవగాహన



గాజువాక: పారిశ్రామిక ప్రాంతం కోరమండల్ పెర్టి లైజర్ కాలనీలో బుధ వారం జీవీయంసీ ఆద్వర్యంలో తడి-పొడి చెత్త పై అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోన్-4 జెడ్సీ ఎన్.రమణమూర్తి పాల్గొని మాట్లాడుతూ తడి-పొడి చెత్తను వేరువేరుగా పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని అన్నారు. విశాఖలో చెత్తను డంపింగ్ చేసేందుకు గతంలో 120 ఎకరాలు కేటాయించడం జరిగిందని ఇప్పటి వరకూ 90 ఎకరాలు నిండిపోయిందని, మిగిలిన 30 ఎకరాలు త్వరలోనే నిండి పోతుందని అన్నారు. తరువాత చెత్తను డంపింగ్ చేయడానికి చాలా ఇబ్బందులు తలెత్తె అవకాశం ఉందని అన్నారు. ఈ సమస్య విశాఖలో మాత్రమే కాదని దేశంలో చాలా చోట ఉందని, అయితే సుప్రింకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక సూచనను చేయడం జరిగిందని తడి-పొడి చెత్తను వేరువేరుగా స్వీకరించాలని అలా స్వీకరించిన చెత్త ద్వారా కరెంట్ ఉత్పత్తిని చేసుకోవాలని సూచించిందని తెలిపారు. సూచనల మేరకు ప్రభుత్వాలు చక్కటి ప్రణాళికతో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు.

ఈ మేరకు జిందాల్ అనే సంస్థతో విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. అయితే ఈ చెత్త సేకరణలో ప్రజలంతా తమ సహకారాన్ని అందింస్తే తప్పా ఇది విజయవంతం కాదని వారు చేసి ఇవ్వాలని వారు సూచించారు. 2018 స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ మొదటి స్థానం దక్కే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటర్ ఇన్‌స్పెక్టర్ పల్లా వెంకటరావు, కోరమండల్ అధికారులు కుమ రేషన్ రంగకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అవయువ దానం ప్రాణదానం
## అవయువదానం పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి నారా లోకేష్



విశాఖపట్నం : అవయువదానం ప్రాణదానంతో సమానమని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. తన కార్యాలయంలో అవయవదాన దినోత్సవ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. తన కార్యాలయంలో అవయవ దానానికి సంబంధిచిన వివరాలతో కూడిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.

పినాకిల్ హాస్పిటల్స్, అభయం కిడ్నీ కేర్ ట్రస్ట్ సంయుక్తంగా ఈ నెల 13న అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని సాయంత్రం 5 గంటలకు క్యాండిల్ ర్యాలీని నిర్వహిస్తున్నాయి. బీచ్‌రోడ్డు కాళీమాత ఆలయం వద్ద సాయంత్రం 5 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుంది.కార్యక్రమంలో పినాకిల్ హాస్పిటల్స్ డైరెక్టర్, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డైరెక్టర్ మదన్ మోహన్, డాక్టర్ సుధీర్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# శోభన కామినేనికి ఘన సత్కారం



విశాఖపట్నం: కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన అపోలో హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్‌పర్సన్ శోభనా కామినేనికి ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. మంగళవారం ఢిల్లీలోని తాజ్‌మహల్ హోటల్లో రాజ్యసభ సభ్యులు డా.టి.సుబ్బరామిరెడ్డి ఆధ్వ ర్యంలో జరిగిన కార్య క్రమంలో శోభనా కామినేని ప్రతిభను ప్రశం సించారు. టి.సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ భారత పరి శ్రమల పురోగతికి పారిశ్రామిక రంగంలో వివిధ అంశాలపై మంచి ప్రావీణ్యం గల శోభనా కామినేని అంకిత భావం ఉపకరిస్తుందని అన్నారు. సిఐఐ అధ్యక్ష బాధ్య తలు స్వీకరించిన మొట్ట మొదటి మహిళ శోభనా కామినేని కావడం హర్షణీయ మన్నారు.

ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, ఆస్ట్రేలియా, బెల్జియం, బ్రెజిల్, చైనా, జర్మన్, జపాన్, మలేషియా, శ్రీలంక, యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన రాయబారులు, హై కమిషనర్‌లు, పారిశ్రామికవేత్తలు, బ్యాం కర్లు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారుల దృష్టికి బిళ్లమెట్ల స్థలాల సమస్య

భీమునిపట్నం: బిళ్లమెట్టలో కేటాయించిన స్థలాలను అర్హులైన పట్టాదారులకు ఇవ్వాలని, కేటాయించిన స్థలాలు పొందలేని స్థితిలో ఉన్నారని ఆంధ్ర చైతన్యపార్టీ (ఏసీపీ) పట్టణశాఖ అధ్యక్షురాలు కంటుభుక్త సునీత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధితులకు ఆమె అండగా వుంటామని భరోసా ఇచ్చారు. ఇందులో పార్టీ అధికార ప్రతినిధి కె.శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాగర తీరంలో జాలాదికి ప్రముఖుల నివాళి



**సాగరతీరం (వైఎంసీఏ)లో జాలాది విగ్రహానికి పుష్పనివాళు లర్పిస్తున్న డా॥ సుద్దాల అశోక తేజ, ఇతర కళాకారులు**

విశాఖపట్నం : సుప్రసిద్ధ సినీ గేయ రచయిత 'కళాప్రపూర్ణ' డాక్టర్ జాలాది 86వ జయంతి సందర్భంగా బుధవారం ఉదయం వైఎంసీఏ సాగర తీరంలోని జాలాది కాంస్య విగ్రహానికి సినీ, టీవీ కళాకారులు పెద్ద ఎత్తున ఘనంగా నివాళు లర్పించారు.ముందుగా జాలాది సతీమణి ఆగ్నేశమ్మ, తనయుడు శ్రీనివాసరావు, కుమార్తె డాక్టర్ జాలాది విజయ, జాలాది వంశాంకురాలు గజమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ ఎస్ఏ రెహ్మాన్, తైనాల విజయ కుమార్, వీజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీను బాబు పుష్పమాలలు సమర్పించారు. తర్వాత జాలాది కళాపరిషత్ ఛైర్ పర్సన్ డాక్టర్ జాలాది విజయ సారథ్యంలో 'జాలాది జాతీయ పురస్కా రాలు।2017' అందుకోవడానికి నగరానికి వచ్చిన ప్రఖ్యాత సినీ కవి డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, ప్రజా గాయకుడు, కవి గోరటి వెంకన్న, సినీనటి యమున, టీవీ, సినీ నటులు ఉదయ్, కౌశిక్, నంద కిషోర్, మధుప్రకాష్, ఫణీంద్ర, చిన్ని కృష్ణ, సెల్వరాజ్, పవన్ సాయి, సమీర , సునంద, ప్రియాంక, స్వప్న, రోహిణి తదితరులు నివాళులర్పించినవారిలో ఉన్నారు. జాలాది ఛారిటబుల్ ట్రస్ట్ తరపున జాలాది తనయుడు, గ్లాడియేటర్ సెక్యూరిటీస్ మేనేజింగ్ డైరెక్టర్ పేదలకు నిత్యావసర సరుకులు, విధి వంచిత బాలలకు అవసరమైన వస్తు సామాగ్రి అందజేశారు. తన ముందు తరంలో సినీ ప్రపంచానికి అద్భుతమైన గేయాలను అందించిన మహాకవి డాక్టర్ జాలాది పేరిట నెలకొల్పిన జాతీయ పురస్కారానికి తాను ఎంపికవ్వడం మహదానందంగా ఉందని సినీకవి డాక్టర్ సుద్దాల పేర్కొన్నారు.



**కళాప్రపూర్ణ డాక్టర్ జాలాది ఛారిటబుల్ ట్రస్ట్ తరపున పేదలకు నిత్యావసర వస్తువులు, బాలలకు వస్తుసామాగ్రి పంపిణీ చేస్తున్నకుటుంబీకులు**


# విజయభాను

## సంపాదకీయం

### సమగ్ర భూసర్వే జరిగేనా!?

స్వాతంత్ర్యానంతరం డెబ్భై ఏండ్ల కాలంలో శాస్త్రీయంగా, సమగ్ర భూ సర్వే జరుగకపోవటం పెద్ద లోపం. నిజాం కాలంలో 1936లో భూ బందోబస్తు పేర సర్వే జరిగింది. ఆ తర్వాతి కాలంలో ప్రభుత్వాలెన్ని మారినా భూ సర్వే గురించి ఎవరూ పట్టించుకోలేదు. చిన్న, సన్న కారు రైతుల పేరుతో అనేక ప్రభుత్వ పథకాలు ప్రారంభించిన పాలకులు అవి ఎవరికి చేరుతున్నాయో, అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అన్నదిపట్టించుకోలేదు. స్వరాష్ట్రంలో ఒక్కరోజే సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి చరిత్ర సృష్టించిన కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు సమగ్ర భూ సర్వే నిర్వహించటం ముదావహం. రాష్ట్ర ప్రభుత్వం మరో చరిత్రాత్మకమైన నిర?యం తీసుకున్నది. రాష్ట్రంలో గ్రామం యూనిట్‌గా సమగ్ర భూసర్వేను శాస్త్రీయంగా నిర్వహించి భూదస్త్రాల్లో నెలకొన్న గందరగోళానికి తెరదించటానికి సమాయత్తమవుతున్నది. రాష్ట్రంలోని రెండు కోట్ల డ్భై లక్షల ఎకరాల భూమి ని సర్వే ఆఫ్ ఇండియాతోపాటు దేశంలోని ప్రతిషా'త్మక ఇతర ఏజెన్సీల సాయంతో సమగ్ర భూసర్వే, సెటిల్‌మెంట్ చేయ తలపెట్టింది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో భూమి కేంద్రంగా సాగుతు న్న వివాదాలకు, నేరాలకు అడ్డుకట్టవేసే దిశగా అడుగులు వేస్తున్నది. దీనికిగాను రాష్ట్రంలోని 3,500 మంది రెవెన్యూ అధికారులు 10,850 గ్రామాల్లో సర్వే నిర్వహించి భూకమతా లు, సాగుదారులు, సొంతదారులు, పట్టాదారుల వివరాలను వాస్తవ రూపంలో పొందుపరు స్తూ, ప్రతి పట్టా భూమికి ఒక నంబర్ కేటాయించి భూ రికార్డులన్నింటినీ ప్రక్షాళన చేయనున్నారు. ఈ సమగ్ర సర్వే తర్వాత భూ రికార్డులన్నింటినీ సమస్త వివరాలతో కంప్యూటర్‌లో చేరుస్తారు. ఈ వివరాలను అనుసంధానించడం (ఆన్‌లైన్) ద్వారా భూ యాజమాన్యంలో ఏ చిన్న మార్పు జరిగినా క్షణాల్లో సీసీఎల్‌ఏలో కూడా నమోదవుతుంది. దీన్ని భూ సర్వేలో విప్లవాత్మక చర్యగా చెప్పుకోవచ్చు. అలాగే పట్టాదారు పాస్ పుస్తకాలను, పహాణీ పత్రాలను కూడా సరళతరం చేసి ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంచటం హర్షించదగిన విషయం. అత్యంత క్లిష్టమైన, ఎవరికీ అర్థం కాని విషయమేదైనా ఉన్నదంటే అది భూ యాజమాన్య వివరాలే అన్నది అందరికీ అనుభవమే. ఏ ఊరికి వెళ్ళి చూసినా, సాధారణంగా రైతు ఆధీనంలో ఉన్న భూమికి, పట్టాదారు పాసు పుస్తకంలో ఉన్న దానికి పొంతన ఉండదు. విస్తీర?ంలో లెక్క అసలే సరిపోదు. ఇట్లా ఏ గ్రామం తీసుకున్నా భూ యాజమాన్యం, పట్టా, సాగు వివరాలన్నీ పెద్ద అంతుచిక్కని సంక్లిష్ట సమస్యగా ఉంటున్నది. ఈ క్రమంలోంచి భూ విక్రయాలు జరిగినప్పుడో, పంపకాలు చేసుకుంటున్నప్పుడో తలెత్తే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ఈ నేపథ్యంలోంచే భూమి కేంద్రంగా అనేక కోర్టు వివాదాలు, కొట్లాటలు ఏర్పడి హత్యానేరాల దాకా పోయినవి కోకొల్లలు. గ్రామీణ సమాజంలో నేరాలన్నీ భూ వివాదాల్లోంచే జరుగుతున్నవిగా తేటతెల్లమవుతున్నది. ఇలాంటి అయోమయం ఏన్నో ఏండ్ల నుంచి తెలంగాణ గ్రామీణ సమాజా న్ని పట్టి పీడిస్తున్నా పాలకులు పట్టించుకున్న పాపానపోలేదు. పైగా సీమాంధ్ర పాలనలో తీసుకున్న నిర్ణయాలన్నీ గ్రామీణ సమాజాన్నీ, భూ యాజమా న్య వివరాలను మరింత సంక్లిష్టం చేశాయి. గ్రామాల్లో పట్వారీ వ్యవస్థను రద్దుచేసి దాన్నొక విప్లవాత్మక నిర?యంగా ప్రచారం చేసుకున్న పాలకులు, నిజానికి భూ సంబంధిత విషయాల్లో మరింత అయోమయం సృష్టించారు. అప్పటివరకు భద్రంగా ఉన్న పట్టణ ప్రాంత విలువైన భూములను బంధు మిత్రులకు సంతర్పణ చేయడానికే హటాత్తుగా పట్వారీ వ్యవస్థను రద్దు చేశారనే ఆరోపణలను కొట్టిపారేయలేం. టీడీపీ పాలనా కాలం నుంచి తెలంగాణ భూములన్నీ వలసవాదుల వశమవడం ప్రారంభమైంది. దీంతో పాటు భూముల ఆధీనంపై మరింత అస్పష్టత ఏర్పడ్డది. ఈ నేపథ్యంలో తెలంగాణ అవతరణ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రజోపయోగ విప్లవాత్మక నిర?యాల్లో సమగ్ర భూసర్వే అత్యంత కీలకమైనది. స్వాతంత్ర్యానంతరం డెబ్భై ఏండ్ల కాలంలో శాస్త్రీయంగా, సమగ్ర భూ సర్వే జరుగకపోవటం పెద్ద లోపం. నిజాం కాలంలో 1936లో భూ బందోబస్తు పేర సర్వే జరిగింది. ఆ తర్వాతి కాలం లో ప్రభుత్వాలెన్ని మారినా భూ సర్వే గురించి ఎవరూ పట్టించుకోలేదు. చిన్న, సన్న కారు రైతుల పేరుతో అనేక ప్రభుత్వ పథకాలు ప్రారంభించిన పాలకులు అవి ఎవరికి చేరుతున్నాయో, అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అన్నది పట్టించుకోలేదు. స్వరాష్ట్రంలో ఒక్కరోజే సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి చరిత్ర సృష్టించిన కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు సమగ్ర భూ సర్వే నిర్వహించటం ముదావహం.

## డోక్లామ్ సీరియస్ ఇష్యూనే కాదు: దలైలామా



న్యూఢిల్లీ: సిక్కింలోని డోక్లామ్ నుంచి భారత్ వెనక్కి తగ్గకపోతే 1962 నాటి పరిస్థితి ఎదురుకాక తప్పదని చైనా.. మేం కూడా అప్పటివాళ్లం కాదని ఇండియా పర్సరం హెచ్చరికలు చేసుకున్నాయి. దీంతో రెండు నెలలుగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే ఇదసలు సీరియస్ ఇష్యూనే కాదని, భారత్-చైనాలు ఎప్పటికీ సోదర దేశాలేనని అంటున్నారు టిబెటన్ ఆధ్యాత్మికవేత్త, ప్రముఖ బౌద్ధ గురువు దలైలామా! ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన దలైలామా.. డోక్లామ్ సమస్య అంత తీవ్రమైనది కాదన్న అభిప్రాయం వెలిబుచ్చారు. చైనా, భారత్‌లు రెండూ పెద్ద దేశాలే. ఇంతకు ముందు అనేక సందర్భాల్లో వీటి మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయినప్పటికీ హిందీ-చైనీ భాయి భాయి అంటూ వాటిని పరిష్కరించుకున్నాయి అని లామా అన్నారు. అయితే, ప్రస్తుత సందర్భంలో భారత్ అనుసరిస్తున్న తీరును ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. భారత్‌లో భావ వ్యక్తీకరణకు ఎలాంటి ఆంక్షలు లేవని, అందుకే స్వేచ్ఛగా నాఅభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నానని దలైలామా పేర్కొన్నారు. త్వరలోనే పరిస్థితులు చక్కబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. 2012 లో ఇండియా-చైనా ఒప్పందను ఉల్లంఘించి మరీ డ్రాగన్ కంట్రీ డోక్లామ్ వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టడంతో మొదలైన రచ్చ.. ఇప్పుడు ఇరుదేశాల ఆర్మీ సై అంటే సై అని కాలు దువ్వుకునేవరకు వచ్చిన సంగతి తెలిసిందే.

## ఆర్మీకి అర్జెంటుగా 20వేల కోట్లు ఇవ్వండి



న్యూఢిల్లీ: ఆర్మీ ఆధునీకరణ, రోజువారీ నిర్వహణ ఖర్చుల కోసం అత్యవసరంగా రూ. 20వేలకోట్లను అదనంగా కేటాయించాలని రక్షణమంత్రిత్వశాఖ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. సిక్కిం-భూటాన్, టిబేట్ ట్రైజంక్షన్‌లోని డోక్లామ్ కొండప్రాంతంలో భారత-చైనా సైనికుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతున్న నేపథ్యంలో రక్షణ శాఖ నుంచి ఈ ప్రతిపాదన అందడం గమనార్హం. 2017-18 బడ్జెట్‌లో రక్షణశాఖకు అధిక ప్రాధాన్యమిచ్చి.. రూ. 2.74 లక్షల కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ నిధులకు తోడు అదనంగా రూ. 20వేల కోట్ల అర్జెంటుగా కేటాయించాలంటూ రక్షణశాఖ.. కేంద్ర ఆర్థికశాఖను కోరింది. ఈ మేరకు రక్షణశాఖ కార్యదర్శి సంజయ్ మిత్రా నేతృత్వంలోని అధికారుల బృందం ఆర్థికశాఖ అధికారులతో భేటీ అయింది. రక్షణశాఖ విన్నపాన్ని సాధ్యమైనంత త్వరగా పరిశీలిస్తామని ఆర్థికశాఖ తెలిపింది. రోజువారీ నిర్వహణ, జీతభత్యాల కోసం బడ్జెట్‌లో రూ. 1,72,774 కోట్లు కేటాయించగా, కొత్త ఆయుధాలు, ఆర్మీ ఆధునీకరణ కోసం రూ. 86,488 కోట్లను కేటాయించింది. అయితే, ఆయుధాల దిగుమతిపై సరికొత్త కస్టమ్స్ సుంకం విధించడంతో రక్షణశాఖ బడ్జెట్‌కు భారీ కన్నం పడింది.

## ఆ చేపల్ని తింటే ఇక అంతే సంగతులు



విశాఖపట్నం: విశాఖ తీరంలో విషపు చేపల ఉనికి వెల్లడయింది. వీటిని తింటే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. దేశంలోని తూర్పు తీరంలోకెల్లా ఒక్క విశాఖలోనే అత్యంత అరుదైన షార్ప్‌టైల్ మోలా రకం చేప ఉన్నట్టు పరిశోధకుల పరిశీలనలో తేలింది. దీనిని సన్‌ఫిష్‌గాను, పఫర్ ఫిష్‌గా కూడా వ్యవహరిస్తారు. స్థానిక మత్స్యకారులు కప్ప చేపగా పిలుస్తారు. అర్ధచంద్రాకారంలో సుమారు 4045 కిలోల బరువు, 1.4 మీటర్ల పొడవు ఉండే ఈ చేపలు తినేందుకు పనికిరావు. వీటిలో విషపూరితమైన సఫర్ పాయిజన్ గ్రంథులు ఎక్కువగా ఉంటాయి. ఇవి టెట్రాడోటాక్సిన్ అనే విషాన్ని విడుదలచేస్తాయి. వీటిని తింటే వాంతులవడంతోపాటు, పక్షవాతానికి గురై మరణిస్తారు కూడా.

ఆంధ్ర విశ్వవిద్యాలయం మెరైన్ లివింగ్ రిసోర్సెస్ (ఎంఎల్‌ఆర్) విభాగం పూర్వ అధిపతి ప్రొఫెసర్ దేవర వేణు, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఫిషింగ్ టెక్నాలజీ (సీఐఎఫ్‌టీ)లో సీనియర్ రీసెర్చ్ ఫెలో డాక్టర్ ఎన్ఎం కృష్ణ, ఆదికవి నన్నయ వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.గోవిందరావు సముద్రంలో అరుదైన కొత్త జాతులు, అంతరించిపోతున్న మత్స్యసంపదపై పరిశోధనలు చేశారు. పరిశోధనల్లో ఇటీవల విశాఖ ఫిషింగ్ హార్బర్ పరిసరాల్లో ఈ కప్ప చేప (షార్ప్‌టైల్ మోలా) లభ్యమైంది. దీని ముక్కు చిలక ముక్కును పోలి ఉంటుంది. నోరు డైమండ్ ఆకారంలో ఉంటుంది. రెండు పళ్లు ఉంటాయి. ప్రపంచం మొత్తమ్మీద ఇలాంటి జాతి చేపలు 4 రకాలే ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు.

ఈ షార్ప్‌టైల్ చేపకు దగ్గర పోలికలున్న మరో రకం చేప పశ్చిమ తీరంలో ఉన్నట్టు ఇదివరకు గుర్తించారు. కానీ దానికి తోక మాత్రం ఉండదు. దీనిని శాస్త్రీయ పరిభాషలో మోలామోలాగా పిలుస్తారు. కాగా కప్ప చేపలు విషపూరితమని స్థానిక మత్స్యకారులకు తెలుసు. వీటిని తినడం ప్రాణాంతకమన్న విషయంపై అవగాహన కల్పించాల్సి ఉందని పరిశోధకులు చెబుతున్నారు.

## నా తర్వాత టార్గెట్ అదే: అహ్మద్ పటేల్

అహ్మదాబాద్: రాజ్యసభకు ఐదోసారి ఎన్నిక కావడంపై కాంగ్రెస్ సీనియర్ నేత అహ్మద్ పటేల్ హర్షం వ్యక్తం చేశారు. తనను గెలిపించిన ఎమ్మెల్యేలకు ఆయన ట్విట్టర్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. సత్యమేవ జయతే అంటూ ట్వీట్ చేశారు. తనను ఓడించేందుకు విపరీతమైన డబ్బు ఖర్చు పెట్టడంతో పాటు అధికార బలాన్ని ఉపయోగించారని ఆయన ఆరోపించారు. తన తర్వాతి టార్గెట్ గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలంటూ భవిష్యత్తు ప్రణాళికలను వెల్లడించారు. ఇది తన విజయం కాదని.. రాష్ట్రంలో అధికారం, డబ్బు విచ్చలవిడి పంపకం ఓటమి పాలయ్యాయని అహ్మద్ పటేల్ పేర్కొన్నారు. గుజరాత్‌లో మూడు రాజ్యసభ స్థానాల కోసం నిర్వహించిన ఎన్నికల్లో ముగ్గురు బీజేపీ అభ్యర్థులు, ఓ కాంగ్రెస్ అభ్యర్థి బరిలో నిలిచారు. బీజేపీ నుంచి ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీలు నెగ్గగా, బల్వంత్‌సిన్హ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. అయితే తీవ్ర ఉత్కంఠ పరిస్థితుల్లోనూ అహ్మద్ పటేల్ మ్యాజిక్ ఫిగర్ (44) ఓట్లతో విజయం సాధించారు.

## కవి సమయం

### దేవ దేవుని అవతరాలు- ప్రాముఖ్యత

మొదటి అవతారం : శ్రీ మన్నారాయణుని దివ్యరూపం
దానిని కేవలం పరమ యోగీంద్రులు మాత్రమే దర్శిస్తారు. ఆయన నాభి కమలం నుండి బ్రహ్మ జన్మించాడు. అతని అవయవాల్లో (బ్రహ్మ) లోకాలు కల్పింపబడ్డాయి.
రెండవ అవతారం : వరహావతారం : జగత్ సృష్టి కోసం పాతళంలోని భూమి నెత్తుతూ యచ్ఛేశుడై వరహారూపం ధరించాడు.
3వ అవతారం : నారదుడనే దేవర్షియై కర్మనిర్మోచకమయిన వైష్ణవతంత్రం చెప్పాడు.
4వ అవతారం : యీ అవతారం ధర్ముని పత్ని అయిన 'మూర్తి'కి నర నారాయణ మహర్షులుగా అవతరించారు.
5వ అవతారం : సిద్ధేశ్వరుడయిన కపిలుడు, అసురి అనే బ్రాహ్మణునకు, తత్వ సమూహాన్ని గురించి నిర్ణయం కల సాంఖ్యం ఉపదేశించాడు.
6వ అవతారం : అనసూయ యందు అత్రికి కుమారుడై అలర్కునికి, ప్రహ్లాదుడు మొ॥గు వారికి ఆత్మవిద్య బోధించాడు.
7వఅవతారంలో ఆకూతి యందు కుబికి జన్మించి యజ్ఞుడనే పేరుతో ప్రసిద్ధుడై దేవతలతో కలసి స్వాయంభువ మన్వంతరం రక్షించాడు.
8వ అవతారంలో మేరుదేవిని నాభికి జన్మించి ఉరుక్రిముడనే పేరుతో ప్రసిద్ధుడై విద్వాంసులకు పరమ హంస మార్గం ప్రకటించాడు.
9వ అవతారంలో మహర్షుల ప్రార్ధనలతో పృధుచక్రవర్తియై భూమిని ధీనువుగా చేసే సమస్త వస్తువులు సిరికాడు.
10వ అవతారంలో సముద్రాన్ని మధించేటప్పుడు తాబేలు రూపం ధరించి, మంద ర పర్వతాన్ని నేర్పుగా తన వీపు మీద నిలిపారు.

(సశేషం)

...కవితా రచన
శ్రీస్వామి అప్పాజి భగవాన్
సెల్ నెం: 98486 44336

## పంచాంగం

మాసం : శ్రావణ ; బ.తదియ రా. 11-29
పూ.బా.పూర్తి వ.మ.12-18ల 01-55

గురువారం
10-08-2017

**మేషం:** ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. స్త్రీలకు శారీరక రుగ్మతలు, పనివారలతో చికాకులు అధికం. ఉద్యోగస్తులకు అధికారుల తీరు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. వాహనం పిల్లలకు ఇవ్వటం క్షేమం కాదు. మీ ప్రసంగాలు శ్రోతలను ఆకట్టుకుంటాయి. ఊహించని పెద్ద ఖర్చు తగిలే ఆస్కారం ఉంది.

**వృషభం:** ఆర్థిక వ్యవహారాల్లో ఎవరినీ అతిగా విశ్వసించవద్దు. సంగీత, సాహిత్య కళాకారులకు మంచి గుర్తింపు లభిస్తుంది. ప్లీడర్లకు తమ క్లయింట్‌లు తీరు ఇబ్బందులకు గురిచేస్తుంది. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించటం వల్ల అస్వస్థతకు లోనవుతారు. స్త్రీలకు టీవీ, కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం లభిస్తుంది.

**మిథునం:** బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి వస్తుంది. వివాదాస్పద విషయాల్లో మీ ప్రమేయం లేకుండా జాగ్రత్త వహించండి. ధనం కంటే ఆత్మగౌరవానికే ప్రాధాన్యం ఇస్తారు. ప్రయాణాల్లో కొంత అసౌకర్యం కలిగినా నెమ్మదిగా సమసిపోతాయి. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు చికాకులను ఎదుర్కొంటారు.

**కర్కాటకం:** ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి సమస్యలు తలెత్తుతాయి. జాగ్రత్త వహించండి. మీ సంతానం విపరీత ధోరణి ఆందోళన కలిగిస్తుంది. మీ కుటుంబీకులతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగస్తులు ఇతర వ్యాపకాలు విడనాడి స్థిరచిత్తంతో పని చేయవలసి ఉంటుంది. గత సంఘటనలు అనుక్షణం జ్ఞప్తికి వస్తాయి.

**సింహం:** బ్యాంకు వ్యవహారాలలో ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. వృత్తి వ్యాపారులకు అన్ని విధాలా కలసిరాగలదు. కుటుంబీకుల ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించవలసి ఉంటుంది. బంధువుల నుండి సమస్యలు తలెత్తుతాయి. విద్యార్థులకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. క్రీడాకారులకు ప్రోత్సాహకరం.

**కన్య:** ఆర్థిక, మానసిక సమస్యలకు చక్కని పరిష్కార మార్గం గోచరిస్తుంది. కలిసి వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటారు. ఉద్యోగ యత్నంలో నిరుద్యోగులకు బిడియం, అభిమానం కూడదు. వృత్తి వ్యాపారులకు అన్న విధాలుగా కలసిరాగలదు. భాగస్వామిక చర్చల్లో మీ ప్రతిపాదనలకు మంచి స్పందన లభిస్తుంది.

**తుల:** వ్యాపారాభివృద్ధికి చేపట్టిన పథకాలు మంచి ఫలితాలనిస్తాయి. సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మంచి మాటలతో ఎదుటివారిని ప్రసన్నం చేసుకోవటానికి యత్నించండి. కలిసివచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటారు. ఆపత్సమయంలో ఆప్తులు అండగా ఉంటారు.

**వృశ్చికం:** బ్యాంకు వ్యవహారాలలో పరిచయం లేని వ్యక్తులతో మితంగా సంభాషించండి. ఎంతటి విపత్కర పరిస్థితులైనా నిబ్బరంగా ఎదుర్కుంటారు. భాగస్వామిక చర్చల్లో మీ ప్రతిపాదనలకు మంచి స్పందన లభిస్తుంది. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కుంటారు. ఒక స్థిరాస్తి విక్రయంలో పునరాలోచన మంచిది.


**ధనుస్సు:** ప్లీడర్లకు తమ క్లయింట్‌లు తీరు ఇబ్బందులకు గురిచేస్తుంది. వృత్తి వ్యాపారాల్లో ఆటుపోట్లు, పోటీని దీటుగా ఎదుర్కుంటారు. పలుకుబడి, మంచితనం కలిగిన వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది.

**మకరం:** బ్యాంకు లోన్లు, పర్మిట్లు మంజూరవుతాయి. బంధువులు మీ నుంచి పెద్ద మొత్తంలో ధన సహాయం ఆర్థిస్తారు. మీ ఉన్నతిని చూసి అసూయపడేవారు అధికమవుతున్నారని గమనించండి. మీ వ్యాపకాలు తగ్గించుకుని కుటుంబ విషయాలపై శ్రద్ధ వహించండి. దూర ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆలయాలను సందర్శిస్తారు.

**కుంభం:** ఎరువులు, మందులు, సుగంధ ద్రవ్య, ఆల్కహాలు వ్యాపారులకు అభివృద్ధి కానవస్తుంది. బ్యాంకు వ్యవహారాలలో చికాకులు తప్పవు. ముఖ్యమైన వ్యవహారాలు గోప్యంగా ఉంచండి. రాజకీయాల్లో వారికి ప్రత్యర్థుల ద్వారా సమస్యలు ఎదుర్కొనకతప్పదు. ఉద్యోగస్తులకు పని ఒత్తిడి, శ్రమాధిక్యత వంటివి తలెత్తుతాయి.

**మీనం:** వాతావరణంలో మార్పుల వలన వ్యవసాయదారులకు నూతన ఉత్సాహం కానరాగలదు. స్త్రీల వాక్ చాతుర్యానికి మంచి గుర్తింపు లభిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు పురోభివృద్ధి. నిరుద్యోగులకు లభించిన అవకాశాలు తాత్కాలికమే అయినా సద్వినియోగం చేసుకోవటం మంచిది.

## బాబాను దర్శించిన యోగులు



ఈ విధమైన మానసిక స్థితి ఇతరులతో స్నేహాన్ని కూడా పాడుచేస్తుంది. మనం ఉద్యోగంలో సంతోషంగా ఉండలేము. అసూయ వల్ల ఒక వ్యక్తి అందమంతా పోయి అనాకారిగా కనబడతాడు. ఎప్పుడూ ప్రత్యేకం కానేకాదు. అతనికంటే ఘనుడు ఆచంటి మల్లన్న అని మనకన్నా అధికులుండనే ఉంటారు. ఈ విషయాన్ని మనం గ్రహించాలి. ఎవ్వరి పట్లా మనకు అసూయ చెందకూడదు. అమాయకుని బదులుగా వారి కష్ట సుఖాల్లో మనం పాలు పంచుకుంట ఎంతో ఆనందంగా ఉండగలం. ఈ అసూయ నశిస్తే తనదైన గుణాలు అవిష్కరించవు.

9. తొమ్మిదక్షరాల నాలెడ్జ్ః చాలా శక్తివంతమైనది. విజ్ఞాన తృష్ట. మానవుడ్ని ఉన్నత స్థితికి తీసుకువెళ్తుంది. వినడం, చదవడం, వల్ల లభించే జ్ఞానం మెనూ కార్డుని చూసి భోజనం చేసినట్లు భావించడమే అవుతుంది. అమృతత్వానికి చేరువ అవ్వాలన్నా దివ్యత్వాన్ని అనుభవించాలన్నా విచక్షణ, వివేకం ఎంతో అవసరం. ఆచరణ జ్ఞానం పరిపూర్ణ మానవునిగా తీర్చిదిద్ది దివ్యత్వాన్ని తెలియజేయడంలో సహాయపడుతుంది. కనుక ప్రాక్టికల్ నాలెడ్జ్ అన్నిటికన్నా ఉత్తమమైనది. పెంపొందించుకోవలసింది.

10. కాన్ఫిడెన్స్ః ఆత్మవిశ్వాసమనే మన ఊపరి. మన జీవితం మన ఆత్మవిశ్వాసమే. విజయపరంపరకు కారణమౌతుంది. ఆత్మ విశ్వాసం భవనానికి పునాది. ఆత్మ సంతృప్తి గోడలు. ఆత్మ త్యాగం భవనం యొక్క కప్పు, ఆత్మ సాక్షాత్కారమే జీవిత లక్ష్యం అని భగవాన్ తమ ప్రసంగాలలో స్పష్టం చేసి యున్నారు. విశ్వాసమే జీవితానికి ఆశను, ఆసక్తిని, ఆనందాన్ని కలిగిస్తుంది. ఎక్కడ విశ్వాసం ఉంటుందో, అక్కడ ప్రేమ ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ సత్యం, ఎక్కడ సత్యం ఉంటుందో అక్కడ దైవం, ఎక్కడ దైవం ఉంటుందో అక్కడ అంతా ఆనందం. కనుక మన జీవిత సమయం విశ్వాసంతో ప్రారంభమై ఆనందంతో పూర్తవుతుంది.

## సంకీర్తన

**:: అమృత వాక్కులు ::**

శీలంలేని విద్యా విధానం
నీతిలేని రాజకీయం
ధర్మ చింతన లేని వాణిజ్యం
దానశీలత లేని ధనం
మానవత్వం లేని విజ్ఞాన శాస్త్రం
వర్తమాన కాలానికి మహొపద్రవాలు

దైవ విశ్వాసం కోల్పోవుటచే జగత్తంతా ఇన్ని విధములైన దుఃఖములకు, అశాంతికి గురియైపోతున్నది

దైవ విశ్వాసమే నీ ఉచ్ఛ్వాసము
పాప భయమే దైవ అభయము.

ప్రార్థించే పెదవులకంటే సాయం చేసే చేతులు పవిత్రమైనవి.


మానవత్వం లేని భక్తి, నైతిక ప్రవర్తన లేని దేశభక్తి నిరుపయోగము

దయగల హృదయమే దైవమందిరము.
అతి భాష మతి హాని - మిత భాష అతి హాయి

ఆత్మ స్తుతి పరనింద ఆరోగ్యకరములు కావు

ఆడంబరము రాతిపైన పెట్టిన విత్తనం
అణకువ మట్టిలో పెట్టిన విత్తనం
మాట్లాడడం తెలిస్తే పోట్లాట వుండదు
శక్తికంటే తక్కువ చేయుట దొంగతనం, శక్తికి మించి చేయుట అహంకారం

-- ఇంకా ఉంది.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## బెల్ట్ తీస్తారా...?
# గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు

నర్సీపట్నం : బెల్ట్ షాపులను సమూలంగా మూసేస్తామంటూ అధికారంలోకి వచ్చిన టీడీపీ ఆ తరువాత ఆ మాటే మరిచింది. మద్యం పాలసీల్లో భాగంగా తీసుకున్న విధాన నిర్ణయాల వల్ల అప్రతిష్టన మూటకట్టుకొని మహిళలు అగ్రహానికి గురైన రాష్ట్ర ప్రభుత్వం నివారణ చర్యలకు పూనుకుంది. అధికారం చేపట్టి మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకూ బెల్టు షాపులను నిరోధించకపోగా వీధి వీధినా పుట్ట గొడుగుల్లా ఏర్పాటుకు పరోక్షంగా సహకరించిన ప్రభుత్వం మళ్లీ ప్రజానీకాన్ని ఏమార్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది.

సుప్రీంకోర్టు ఆదేశాలను భేఖాతరు చేస్తూ రాష్ట్ర రహదారుల స్థాయిని తగ్గిస్తూ జివో జారీ చేసి మళ్లీ యధావిధిగా మద్యం దుకాణాల ఏర్పాటుకు మార్గం సుగమనం చేసిన ప్రభుత్వం బెల్టుషాపుల మూసివేత ప్రహసనమే అవుతుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. నర్సీపట్నం డివి జన్‌లో కొన్ని వందల బెల్టుషాపులు ఉన్నాయి. ఇప్పటి వరకు నర్సీపట్నం నియోజక వర్గంలో ఎక్కడా ఒక బెల్టుషాపును కూడా మూచించలేదనే విమర్శలు లేకపోలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన బెల్టుషాపుల మూసివేత ఒక బూటకమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల వాగ్దానంలో ఒకటైన బెల్టుషాపుల మూసివేతను ఇప్పటి వరకూ పట్టించుకోని ప్రభుత్వం మళ్లీ కొత్త నాటకానికి తెరతీస్తుందని మహిళలు దుమ్మెత్తి పోస్తున్నారు.

నివాసాల మధ్య, రహ దారుల పక్కన మద్యం షాపులను ఏర్పాటుకు అనుమతిస్తూ మహిళలు ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన టీడీపీకి బెల్టుషాపుల నిర్మూలన అనే పదాన్ని విని యోగించే హక్కు కోల్పోయిందని పలువురు విమర్శిస్తున్నారు.

మద్యం షాపుల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వం బెల్టు షాపులను మూసివేస్తుందంటే భ్రమే అవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

# డీలర్లకు పట్టుబడ్డ నకిలీ అధికారి, ఆటో డ్రైవర్




లక్కవరపుకోట: ఇక్కడ రేషన్ డిపో డీల్లు ఒక నకిలీ విజిలెన్స్ అధికారిని పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. దీనికి సంబంధించిన వివరిలిలా ఉన్నాయి. విశాఖ ఆరిలోవకు చెందిన మెట్ట చిన్నంనాయుడు ఈ మండలంలోని సీతారాంపురం, గొలజాం, కళ్లెంపూడి, జమ్మాదేవి, వేపాడ మండలం పాటూరు గ్రామ డీలరును విజిలెన్సు అధికారిని అని చెప్పి మంగళవారం డబ్బులు గుంజుకున్నాడు. తాము మోస పోయామని డీలర్లు ఆలస్యంగా గుర్తించారు. ఈ క్రమంలో మోసపోయిన డీలర్లు మిగతా డీలర్లను అప్రమత్తం చేశారు. ఈ విషయం తెలియని నకిలీ అధికారి బుధవారం యదా ప్రకారం తన డ్యూటీలోకి దిగాడు. జామి మండలంలో కొన్ని డిపోలకు, లక్కవరపు కోట మండలంలో వీరభద్ర పేట, నాయుడుపేట రేషన్ డిపోలకు వెళ్ళి డబ్బులు వసూలు పనిలోకి దిగారు. ఈ విషయాన్ని నాయుడుపేట డీలరు మిగతా డీలర్లకు సమాచారం ఇచ్చారు. ఆ వెంటనే డీలర్లు అందరూ మూకుమ్మడిగా ఒక ఆటోలో వెలుతున్న నకిలీ అధికారి చిన్నం నాయుడును ఖాసాపేట గ్రామంలో అడ్డగించి పట్టుకున్నారు. ఎపి31టిటి4507 నెంబరు గల ఆటోతో సహా డ్రైవరు వై.ఎర్నిబాబు, నకిలీ విజిలెన్స్ అధికారిని పోలీసులకు అప్పగించారు. పోలీసులు తదుపరి చర్యలు చేపట్టవలసి ఉన్నది.

# నేడు విద్యాసంస్థల బంద్

యలమంచిలి రూరల్ : విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వై.అప్పలరాజు తెలిపారు. ఈ సందర్భంగా బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ విద్యావ్యాప్తికి కృషి చేయాల్సిన ప్రభుత్వం వసతి గృహాలను, పాఠశాలలను దశల వారీగా మూసి వేస్తుండటం అన్యాయమన్నారు. ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, ఉపకార వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్స్ విడుదల చేయాలన్నారు. ప్రైవేటు స్కూళ్ల ఫీజుల దందాను అరికట్టాలని, అన్ని విద్యా సంస్థల్లోనూ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.మధన్, అనిల్, అశోక్, మోహన్ ఉన్నారు.

## మరుగుదొడ్ల బిల్లులు త్వరలో చెల్లింపు

కొయ్యూరు : వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులను త్వరలో చెల్లిస్తామని ఎంపిడిఒ ఎస్‌జేసే.ఇమ్మానుయేల్ తెలిపారు. బిల్లులు రావని ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేస్తే నిధులు విడుదలవుతాయని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాబ్‌కార్డులు కలిగిన వారంతా ఉపాధి పనులకు వెళ్లాలని సూచించారు. నడింపాలెంలో పనులు లేవని గ్రామస్థులు చెప్పడంతో పనసలపాడులో పనులను చేయాలని సూచించారు. అనంతరం రావణాపల్లి పంచాయతీలో డ్రైనేజీలను పరిశీలించారు.

### వచ్చే నెల 9తేదీన
### గిరిజన, ఉద్యోగ, ఉపాధ్యాయులకు సెలవు ప్రకటించాలి

విజయనగరం: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని వచ్చే నెల 9తేదీన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గిరిజన, ఉద్యోగ, ఉపాధ్యాయులకు సెలవు ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు అడ్డూరి పైడితల్లిదొర డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో గిరిజన హక్కుల పరిరక్షణ కోసం, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుకునేందుకు, పునరుద్ధరించేందుకు, ఆదివాసీ దినోత్సవం విజయవంతం చేయాలని, జిల్లాల్లో ఎస్టీలకు చెందిన ఎంపిలు ఉన్నారా, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజనులు ఉన్నారు కాబట్టి "ఆదివాసీ దినోత్సవం" తక్షణమే సెలవుదినంగా ప్రకటించాలని దీనిని ప్రభుత్వపరంగా నిర్వహించాలని ఎం.అమర్ నాధ్, ఎ.తవిటందొర, సి.హెచ్.బంగారు దొర, ఎం.సత్యనారాయణ, రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజర్ ఎన్.వెంకటేశ్వరరావు, బి.లక్ష్మణ్, పి.రమేష్, కె.అప్పారావు, ఎ.త్రినాధ్, కాకి అప్పారావు, సి.హెచ్.వెంకటరమణ, కాలేజీ గిరిజన విద్యార్థులు, మహిళ ప్రతినిధులు కె.సునీత, జె.పద్మావతి, టి.ఉమామహేశ్వరి తదితరులు డిమాండ్ చేశారు.

## వర్షపు నీటి నిల్వలతో వ్యాధులు ప్రబలే ప్రమాదం

విశాఖపట్నం: వర్షాకాలంలో వచ్చే వానల కారణంగా ఇండ్లలో వర్షపు నీరు, మురుగునీరు నిల్వ వుండడం వల్ల దోమలు ప్రబలే అవకాశం వుందని అంబిపుర్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. ఇంటిని శుభ్రంగా వుంచుకొని ఆరోగ్యవంతంగా వుండాలని కోరారు.

# కళాశాల కంపౌండ్‌గోడ నిర్మాణం ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం : నర్సీపట్నం జూనియర్ కళాశాల కంపౌండ్ గోడ నిర్మాణ పనులను బుధ వారం నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా సన్యాసి పాత్రుడు మాట్లాడుతూ కలెక్టర్ అభివృద్ధి నిధుల కింద రూ.20లక్షలు మంజూరు అయ్యాయన్నారు. ఇప్పటికే ఈ పనులు కావల్సిన ఉన్నప్పటికీ కొన్ని కారణాల వల్ల ఆలస్యం జరిగిందన్నారు. ప్రస్తుతం పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిటికెల కన్నారావు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆర్.గంగరాజు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం



కొత్తవలస: కొత్తవలస తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ కోరుపోలు అప్పారావు అధ్యక్షతన జరిగింది. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంIIలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి.రాజన్న, ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ బి.శంకర రావు, కార్యదర్శి ఎంపిటిసి సభ్యులు యల్లపు సూరిబాబు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమములో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిగాయి. కొత్తవలస 7వ వార్డులో శారదానగర్‌లో త్రాగునీరు ఉప్పునీరు అయినందువలన వాటర్ టాంక్ కొరకు ఎమ్మెల్యే కోళ్ళలలిత కుమారిని కోరారు.

# భూమి అన్యాక్రాంతంపై రెవెన్యూ విచారణ



రావికమతం : మాజీ సైనికోద్యోగికి, అతని భార్యకు ప్రభుత్వం ఇచ్చిన సాగు భూమి అన్యాక్రాంతమైందని పల్లె రాజారావు సిట్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు తోటకూరపాలెంలో విచారణ చేపట్టారు. మండలంలోని తోటకూరపాలెంలో విచారణ చేపట్టారు. మండలంలోని తోటకూర పాలెం గ్రామ సర్వే నెంబరు 13/2, 13/3లో మాజీ సైనికోద్యోగి పల్లె అప్పలస్వామికి ఐదు ఎకరాలు అతని రెండో భార్య విజయలక్ష్మి పేరున మరో 4.15 ఎకరాలను ప్రభుత్వం ఉచితంగా 25 ఏళ్ల క్రితం ఇచ్చింది. అప్పలస్వామి మరణాంతరం ఆయన కుమారుడు, ఫిర్యాదు దారుడు పల్లె రాజారావు తండ్రి పేరున ఉన్న ఐదు ఎకరాలు భూమి సాగు చేస్తుండగా, విజయలక్ష్మి పేరున ఉన్న 4.15 ఎకరాలు భూమిని తోటకూరపాలెం గ్రామానికి చెందిన పైలా మహాలక్ష్మికి కౌలుకు ఇచ్చారు. విజయలక్ష్మి ఇటీవల మరణించారు. ఆమెకు సంతానం లేనందున ఈ భూమి కూడా తనకే చెందుతుందని మాజీ సైనికోద్యోగి మొదటి భార్య కుమారుడైన రాజారావు కౌలు రైతు కుమారుడు పైలా నాగరాజును కోరగా తనపై దౌర్జన్యానికి దిగుతున్నాడని సంబంధిత భూమికి నిజమైన వారసుడిని తానే కనుక తనకు భూమి అప్పగించాలని, లేనిపక్షంలో ప్రభుత్వమే తిరిగి స్వాధీనం చేసుకోవాలని పల్లె రాజారావు సిట్‌కు జులై 14న ఫిర్యాదు చేశారు.

ఈ మేరకు హెచ్‌డిటి జె.భాస్కరరావు, సర్వేయర్ శ్రీనివాస రావు, ఆర్ఐ నూకరత్నం, విఆర్ఒ తదితరులు ఆ భూమి విషయమై గ్రామంలో బహిరంగ విచారణకు వెళ్లగా, ఫిర్యాదుదారుడు హాజరు కాక, కౌలు రైతునే విచారించి వెను తిరిగారు. అలాగే తట్టబంద, గుడ్డిప రెవెన్యూ పరిధిలో తాతల నుంచి తమ ఆదీనంలో సాగులో ఉన్న భూమికి పట్టా కల్పించకపోవడంతో బూరుగు పాలెం గ్రామానికి నంబారు నూకరాజు సిట్‌కు ఇచ్చిన ఫిర్యాదుపై సదరు భూములను రెవెన్యూ అధికారులు పరిశీలించారు.

# ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు ప్రారంభం

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో పశుసంవర్ధకశాఖ, ఎస్ఇఆర్‌పి వారు సంయుక్తంగా చేపడుతున్న ఊరూరా పశుగ్రాస క్షేత్రాలను నర్సీపట్నం ఎంపిపి సుకల రమణమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పశుగ్రాస క్షేత్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నర్సీపట్నం ఏడి డా.సిహెచ్.గణేష్ మాట్లాడుతూ నర్సీపట్నం మండలంలో మొత్తం 32 ఎకరాలు ఊరూరా పశుగ్రాస క్షేత్రాలను మొదలుపెట్టడానికి కావలసిన అడ్మినిస్ట్రేషన్ వచ్చిందన్నారు. అనంతరం ఎంపిపి లబ్ధిదారులకు వర్క్ కమిట్‌మెంట్స్ ఆర్డర్లు, గడ్డిరకం కనుపులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు డా.సిహెచ్.అనిల్‌కుమార్, ప్రదీప్, వెలుగు ఏఇ పి.రమణ, ఏపిఎం సత్తిబాబు, మోపాడ ప్రకాష్ రైతులు పాల్గొన్నారు.


గడ్డి రకం కనుపులు ఇస్తున్న ఎంపిపి రమణమ్మ

# గిరిజనుల జీవన విధానంలో స్పష్టమైన మార్పుకు కృషి చేస్తాను

## రాష్ట్ర గనులు భూగర్భ శాఖ మంత్రి ఆర్.వి.ఎస్.కె.రంగారావు



పార్వతీపురం: గిరిజనుల జీవన విధానంలో స్పష్టమైన మార్పుకు కృషి చేస్తానని రాష్ట్ర గనులు భూగర్భ శాఖ మంత్రి ఆర్.వి.ఎస్.కె.రంగారావు స్పష్టం చేశారు. బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్వతీపురం ఐటిడిఏ ఆధ్వర్యంలో పార్వతీపురం సాయిసౌధ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు గిరిజనులకు ప్రాధాన్యతనిస్తానని, వారి అభివృద్ధికి కృషి చేస్తానని, సంక్షేమానికి పెద్దపీట వేస్తానని చెప్పానన్నారు. ఇప్పటికే నాలుగు నెలలు పూర్తయిందని, వారి ఇబ్బందులను, సమస్యలను గుర్తించామని, ఇక అలా చెప్పడం కాకుండా పనులు జరిపి చూపిస్తానని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారు. ఐక్యరాజ్య సమితి ప్రత్యేకంగా గుర్తించి ఆదివాసీల కోసం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్ణయించడం జరిగిందని అయితే ప్రపంచంలో అన్ని ప్రాంతాల్లో ఆదివాసీలంటే గిరిజనేతరులు కూడా వున్నారని, మన దేశంలో మన ప్రాంతంలో మాత్రం ఆదివాసీలంటే శతశాతం గిరిజనులేనని మంత్రి వివరించారు. గిరిజనాభివృద్ధిలో విద్య, వైద్య మౌళిక సదుపాయాల కల్పన కీలక పాత్ర పోషిస్తాయని, అయితే గిరిజన ప్రాంతాలకు సరైన రహదారి సదుపాయం లేనందున విద్య,వైద్య సదుపాయాల కల్పనలో కొంత అంతరం వుందన్నారు. ఈ నేపథ్యంలో గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాల్సిన అవసరాన్ని గుర్తించామన్నారు. గిరిజన విద్యావసరాలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి గిరిజన పాఠశాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 24 గంటలు పనిచేయాలన్నా డిమాండ్ ఉందని, ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 24 గంటలు పనిచేయడానికి ప్రభుత్వపరంగా కృషి చేస్తామన్నారు. గిరిజనుల హక్కులు శతశాతం పరిరక్షించడానికి ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అయితే వారి హక్కులు పరిరక్షణలో ఉల్లంగణలో జరిపే వారిని గుర్తించి తమ దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డా.శోభాస్వాతిరాణి మాట్లాడుతూ పక్క జిల్లా విశాఖపట్టణంలో గిరిజన జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ, మన జిల్లాపై ప్రత్యేక అభిమానంతో జాతీయస్థాయి గిరిజన విశ్వవిద్యాలయాన్ని మనకే మంజూరు చేయించిన ఘనత ప్రభుత్వానిదేనని కొనియాడారు. అదే విధంగా జిల్లాలో గిరిజన భవన్‌కు రూ. 2 కోట్లు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభం కాలేదని, పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. గత పదేళ్లలో ఐటిడిఎల్లో ప్రాజెక్టు అధికారులు లేరని, ఐఎఎస్ అధికారులను పి.ఒలుగా నియమించిన ఘనత ప్రభుత్వానిదేనన్నారు. గిరిజన శిఖర గ్రామాలకు రహదారి సౌకర్యాలు కల్పించి ప్రధాన రోడ్లతో అనుసంధానించే చర్యలు చేపడతామన్నారు. గిరిజన విద్యార్థుల్లో నైపుణ్యవంతులను గుర్తించి ప్రోత్సహించడంతోపాటు గిరిజనులు తయారు చేసే ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ఆదరించేలా చూస్తామన్నారు. అందుకు ప్రభుత్వ కార్యాలయాల్లో గిరిజన స్టాళ్లను ఏర్పాటు చేయడం ద్వారా ఆదుకోవచ్చన్నారు. ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విద్యా, వైద్య, ఉపాధి మౌళిక సదుపాయాలు మెరుగుపడినప్పటికీ వారు ఇంకా వెనుకబడివున్నారన్నారు. శిశు మరణాలు మైదాన ప్రాంతాలతో పోల్చినప్పుడు గిరిజన ప్రాంతాల్లో 27 శాతం అధికంగా వున్నాయన్నారు. వీటి నియంత్రణకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎమ్మెల్సీ మరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన వుందన్నారు. గిరిజనులకు వున్న ప్రత్యేక భాషను కూడా పరిరక్షించాలన్నారు. సభాధ్యక్షత వహించిన స్థానిక పార్వతీపురం శాసనసభ్యులు బొబ్బిలి చిరంజీవులు మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనులకు అన్ని విధాల ఆదుకుంటుందని పార్వతీపురం గిరిజన ప్రాంతాల్లో రూ. 11 కోట్లతో రహదారి సౌకర్యం కల్పించామన్నారు.

ధింసా నృత్యం చేసిన మహిళా ప్రజా ప్రతినిధులు- డప్పు వాయించిన పురష ప్రజా ప్రతినిధులు

గుమ్మలక్ష్మీపురం మండలం లంకాజోడు గ్రామం నాయకులు విప్లవకుమార్ ఆధ్వర్యంలో గిరిజన సాంప్రదాయ నృత్యం ధింసా అందరినీ ఆకట్టుకుంది. ధింసా నృత్యానికి ఆకర్షితులైన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డా.శోభాస్వాతిరాణి, ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి, పార్వతీపురం ఎంపిపి హరిప్రియ తాట్రాజ్ తదితరులు వేదిక దిగి గిరిజనులతో కలసి ధింసా నృత్యంలో పాల్గొని అలరించారు. అదే విధంగా వారి ధింసా నృత్యాలకు అనుగుణంగా వేదిక పై నుండి రాష్ట్ర మంత్రి సుజయ్ కృష్ణ, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, ఐటిడిఎ పి.ఒ. డా.జి.లక్ష్మీశ కూడా డప్పు వాయించారు. అదే విధంగా కార్యక్రమంలో మధ్యమధ్యలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

లంకజోడు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు నృత్యానికి పరవశించిన మంత్రి వారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి టైటిల్ డీడ్స్‌లను పంపిణీ చేశారు. అంతేకాకుండా గిరిజనుల్లో అంచెలంచెలుగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తులను అభినందించి సన్మానించారు. అదే విధంగా ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన బి.సాగర్, జాతీయస్థాయిలో తైక్వాండోలో బంగారు పతకాలు సాధించిన ఎస్. శివమణి, సి.హెచ్.పోలిరాజులను మంత్రి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఐటిడిఎ పి.ఒ. డా.లక్ష్మీశ, పార్వతీపురం ఎంపిపి హరిప్రియ తాట్రాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి, ఆర్డీఒ సుదర్శన దొర, మాజీ శాసనసభ్యులు ఆర్.పి.భంజ్‌దేవ్, నిమ్మక జయరాజ్, జనార్ధన్ తాట్రాజ్, పలువురు ఎంపిటిసి, జడ్పీటిసిలు, గిరిజన సంఘాల ప్రతినిధులు కృష్ణబాబు, బి.తమ్మయ్య, గోపి, విప్లవ కుమార్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైరానా మిగిల్చిన సిఎం

లక్కవరపుకోట: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయనగరం జిల్లా పోలీసు, ఇతర అధికారులకు హైరానా మిగిల్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం విశాఖ జిల్లా అరకులో జరిగే ఆదివాసీ దినోత్సవంలో పాల్గొనే కార్యక్రమం ఏర్పాటు అయింది. ఈ కార్యక్రమంలో పాల్గొనే సి.ఎం. హెలికాప్టర్ లేండు అవడానికి ఈ మండలంలో రంగరాయపురం గ్రామం వద్ద అరకు-విశాఖ రోడ్డు ఆనుకొని హెలిపాడ్ ఏర్పాటు చేశారు. సి.ఎం. ఇక్కడ హెలికాప్టర్ దిగి కారులో అరకు వెళతారని తర్వాత అరకు నుంచి తిరిగి వెళ్ళేటప్పుడు ఇక్కడ వరకు కారులో వచ్చి హెలికాప్టర్‌లో వెళతారని భావించారు. ఇందుకోసం పోలీసు, ఇతర అధికారులు మంగళవారం రాత్రికి రాత్రి అన్ని ఏర్పాట్లు చేశారు. స్థానిక నాయకులు సి.ఎం. స్వాగత సన్నాహాలు చేశారు. అయితే సి.ఎం. అరకు వెళ్లినపుడుగాని, వచ్చినప్పుడు గాని ఇక్కడ ఆగలేదు. దీనితో హెలిపాడ్ ఏర్పాట్లు అన్ని వృధా అయ్యాయి. అధికారులకు, ప్రజాప్రతినిధులకు సి.ఎం. హైరానా మిగిల్చారు.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute. No. 74 / 2017**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Gajuwaka Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri. Dwarapudi Madhu & Others ...Opponents**
**OP 5 : Bellamkonda Subba Raju, S/o.Rama Raju, Hindu, Aged 44 years, R/o.D.No. 30-11-95, Laxmipuram Colony, Vadlapudi, R.H.C., Visakhapatnam.**
**OP 6 : Pedapudi Appa Rao, S/o.Pentayya, Hindu, Aged 55 years, R/o.D.No.12-22/1, Durgavanipalem, Pedagantyada, Visakhapatnam-44.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **07-09-2017 at 10.30 A.M** indefault of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 07-09-2017**

**Sri. A.VENKATESWARA RAO,**
**& Sri.P.RATNA KUMARI,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

## 11వ తేదీన సత్యదేవుని సన్నిధిలో
# ఉచిత వరలక్ష్మీ వ్రతాలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శ్రావణ మాసములో వచ్చు శ్రీ వరలక్ష్మి వ్రతము హిందూ స్త్రీలు నిర్వహించుకొనే విశిష్టమైన వ్రతము. సదరు వ్రతము ప్రతీ ఒక్కరూ నిర్వహించుకొనుటకు గానూ దేవస్థానం వారు 11-7-2017 న శ్రావణ శుక్రవారం రోజున శ్రీ స్వామివారి నిత్యకళ్యాణ మండపములో మరియు వాయువ్య,నైరుతి మండపములలో ఉదయం 8 గం.ల నుండి సామూహికంగా శ్రీ వరలక్ష్మి వ్రతము ఎటువంటి రుసుము లేకుండా దేవస్థానం వారిచే ఉచితంగా నిర్వహించడం జరుగుతుంది. వరలక్ష్మి వ్రతము నిర్వహించుకొను స్త్రీలు పూజ నిమిత్తము 2 కొబ్బరికాయలు 6 అరటిపండ్లు 4 గాజులు విడి పువ్వులు తెచ్చుకొనవలెను.మిగిలిన పూజాసామగ్రిలు దేవస్థానం వారిచే ఏర్పాటు చేయుట జరుగును. వివరములకు 9441224799 లేదా 9491249982 అను నంబర్ లకు సంప్రదించవలెనని దేవస్థానం కార్యనిర్వహనాధికారి ఈరంకి.జగన్నాధరావు తెలిపారు.

# తెదేపా అభ్యర్ధిని గుత్తుల అచ్చయమ్మ నామినేషన్



కాకినాడ రూరల్ : కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలలో భాగంగా తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుత్తుల అచ్చియమ్మ 3వ డివిజన్ బుధవారం గొడారిగుంట మదర్ థెరీసా నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో రిటర్నింగ్ అధికారి ఎ.సింహాద్రికి తన నామినేషన్ పత్రాలు సమర్పించారు.ముందుగా తన గృహం నుండి ర్యాలీగాబయలుదేరిపార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.అక్కడ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తిల ఆశీర్వాదాలు తీసుకొన్నారు.అనంతరం ఎమెమల్యే తనయులు పిల్లి కృష్ణప్రసాద్,కృష్ణకళ్యాణ్లు లసమక్షంలో తన అభిమాన అనుచరగణంతో వచ్చి నామినేషన్ దాఖలు చేశారు.

## సెప్టెంబర్ 3న రామానుజ గణిత పోటీలు

యానాం : జాతీయ స్థాయిలో గణిత పోటీలలో విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను పెంపొందించే నిమిత్తం సెప్టెంబర్ 3న రామానుజ గణిత పోటీలను నిర్వహిస్తున్నట్లు తూర్పు గోదావరి జిల్లా గణిత సేవా ఉపాధ్యక్షుడు ఆనాల వీరభద్రరావు తెలిపారు. ప్రిలిమినరీ పరీక్ష సెప్టెంబర్ 3న, ఫైనల్ పరీక్ష నవంబర్ 5న యానాం పబ్లిక్ స్కూల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. 4వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఈ పరీక్షలలో పాల్గొనవచ్చునని కోరారు.

## ఆంధ్రాయూనివర్శిటీ విద్యార్థుల
# సమస్యలను పరిష్కరించాలి



విశాఖపట్నం : ఆంధ్రాయూనివర్శిటీ పి.జి. విద్యార్థుల స్కాలర్‌షిప్‌ను రూ॥3000/-లకు, పరిశోధక విద్యార్థుల స్కాలర్‌షిప్‌ను రూ॥10000/-లకు పెంచాలని మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు ఏ.యూ. మెయిన్‌గేట్ వద్ద ధర్నా నిర్వహించటం జరిగింది. అనంతరం విద్యార్థి నాయకులు బి.కాంతారావు మాట్లాడుతూ ఆంధ్రాయూనివర్శిటీలో పీ.జి.విద్యార్థులకు మెస్‌బిల్ రూ॥2500/-లు వస్తుంది. స్కాలర్‌షిప్ కేవలం 862 రూపాయలు మాత్రమే వస్తున్నది. దీని మూలంగా మిగతా మెస్‌బిల్ విద్యార్థులు కట్టుకోలేక చాలా ఇబ్బందులుపడుతూ విద్యకు దూరమవుతున్నారు. అలాగే పరిశోధక విద్యార్థుల మెస్‌బిల్ రూ॥3000/-లు వస్తున్నది. స్కాలర్‌షిప్ రూ॥1200/-లు మాత్రమే వస్తున్నది. కావున పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా పి.జి.విద్యార్థులకు రూ॥3000/-లు స్కాలర్‌షిప్, పరిశోధక విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ని రూ॥10000/-లు పెంచాలని డిమాండ్ చేస్తున్నాము. అలాగే ప్రతి సంవత్సరం నూతన కోర్సులు ప్రవేశపెడుతున్నారు. కాని నూతన హాస్టల్ భవనాలు నిర్మించలేదు. గత 20 సంవత్సరాల క్రితం ఏ హాస్టల్ భవనాలు ఉన్నాయో అవే ఉన్నాయి. నూతనంగా నిర్మించిన పాపాన పోలేదు. దీని మూలంగా పెరుగుతున్న విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా భవనాలు నిర్మించకపోవడం వలన ఒక్కొక్క రూములో 3 నుండి 5 గురి వరకు కిక్కిరిసిన గదుల్లో గడుపుతూ చదువులకు ఆటంకం కలుగుతున్నది. అనాదిగా వచ్చినటువంటి వి.సి., రిజిస్ట్రార్‌లు అలంకారప్రాయంగా భావిస్తున్నారే తప్ప హాస్టల్ భవనాలపై దృష్టి పెట్టలేదు. బిల్డింగ్ కట్టే ధాతలున్న, సి.యస్.ఆర్. నిధులు ఉన్నా భవనాలు నిర్మించటంలో ఏ.యూ. అధికారులు వైఫల్యం చెందారు. ఆంధ్రాయూనివర్శిటీలో అడ్మిషన్ పొందిన ప్రతి ఒక్క విద్యార్థికి హాస్టల్‌లో సీటు ఇవ్వాలి. ఏ.యూ. హాస్టల్స్‌కి కల్పించే విద్యుత్ సౌకర్యాన్ని డొమాస్టిక్ కేటగిరిగా మార్చేందుకు ఏ.యూ. అధికారులు కృషి చేయాలి.

ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. కాంతారావు, రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్ బాబు, టి.సురేష్‌కుమార్, ఏ.యూ.అధ్యక్షులు రాజ్‌కమల్, యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తుల్లి చంద్రశేఖర్ యాదవ్, కుమార్, శంకర్, సంతోష్, సాయిక్రిష్ణ, జీవన్, మణి, ఆర్.ప్రభాకర్‌నాయుడు, బి.ప్రభాకర్, సూర్య, రాజశేఖర్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అరుణ నామినేషన్



కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలలో భాగంగా వైఎస్ఆర్ సీపీ పార్టీ అభ్యర్థినిగా బోరా అరుణ 33వ డివిజన్‌లో నామినేషన్ వేశారు.ఈ మేరకు బుధవారం ఆనందభారతి సమీపం లోగల నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో రిటర్నింగ్ అధికారికి ఆమె తన నామినేషన్ పత్రాలు సమర్పించారు.

తొలుత కాకినాడ మాజీఎమ్మెల్యే, వైఎస్ ఆర్‌సీపి కోఆర్డినేటర్‌ద్వారంపూడి చంద్రశేఖర్ ఆశీస్సులు తీసుకొని అనంతరం భారీ ర్యాలీగా దరఖాస్తు స్వీకరణ కేంద్రానికి చేరుకున్నారు.ఈ నామినేషన్ కార్యకర్తల ఆనందోత్సాహాల నడుమ అట్టహసంగా జరిగింది.ఈ కార్యక్రమంలో యాళ్ళరాజు కట్టారాజు, బి.సత్తిబాబు, సిహెచ్ జోగిరాజు, చచ్చుపట్లరాజా, తదితర కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడాకారుల ఎంపిక

యానాం : కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి తరపున స్కూల్ నేషనల్ పోటీలలో పాల్గొనే నిమిత్తం యానాం ప్రాంతానికి చెందిన క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో విద్యాశాఖ అధికారి కాలే సాయినాధ్ అధ్యక్షతన నిర్వహించారు. సబ్ జూనియర్, జూనియర్ అథ్లెటిక్, బాల్‌బాడ్మింటన్, బాస్కెట్‌బాల్, ఖోఖో, కబడ్డీ, ఈత వంటి పలు విభాగాలలో స్థానికంగానే గట్టి పోటీ నెలకొని ఉండగా కొత్తగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, యానాం విభాగం క్రీడాకారులు యానాం తరపున ప్రాతినిధ్యం వహించి ఉండడంతో క్రీడాకారుల ఎంపిక వ్యాయామోపాధ్యాయులకు కష్టసాధ్యంగా మారింది. ఏటా 80 మంది క్రీడాకారుల వరకు స్కూల్ నేషనల్‌లో పాల్గొనేందుకు అవకాశమివ్వగా ఈ యేడాది 45 మందికి మాత్రమే అనుమతి లభించింది. ఈ మేరకు అన్ని విభాగాల నుంచి ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసినట్లు విద్యాశాఖాధికారి తెలిపారు. ఈ నెల 24న క్రీడాకారులు పుదుచ్చేరి బయలు దేరి వెళ్లి 26న ఉప్పలం లోని ఇందిరా గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించే రాష్ట్ర జట్ల ఎంపిక పోటీల్లో పాల్గొంటారన్నారు. పోటీలను జోనల్ స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇండింగుల వెంకట కృష్ణ మోహన్, నక్కల సుబ్బన్న, ప్రకాష్, కొప్పనాతి భాస్కర్, వినకోటి సన్యాసిరావు, చింతా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్‌ల మార్పులు, చేర్పులపై సమావేశం

యానాం : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పులు, చేర్పులపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సలహాలు, సూచనలు తీసుకోవడానికి యానాం ఎన్నికల అధికారి, పరిపాలనాధికారి తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సుమారు 37,000 మంది ఓటర్లు, 35 పోలింగ్ కేంద్రాలున్న యానాంలో బూత్‌ల సంఖ్య పెంపు, వాటి పేర్ల మార్పు, విభజనపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. పార్టీల ప్రతినిధులిచ్చిన సూచలను కేంద్ర ఎన్నికల సంఘం అనుమతికి పంపిస్తామని, సెప్టెంబర్ లోపు ప్రతిపాదనలు కార్యరూపం దాల్చుతాయని తెలిపారు. సావిత్రినగర్‌లో అదనపు పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని, ఇసుక కాలవ బూత్‌ను దొమ్మేటిపేటగా మార్చాలని సూచించారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ఎ. సిరాజుద్దీన్, అన్నాడీఎంకె పార్టీ అధ్యక్షుడు మంచాల సత్యసాయి కుమార్, డిఎంకె పార్టీ కన్వీనర్ ఎస్ఎంటి బాషా, బిజెపి అధ్యక్షుడు కనకాల రామదాసు, రెవెన్యూ శాఖ డిప్యూటీ తహశీల్దార్ సైదు, ఎన్నికల విభాగం ఉద్యోగి నేతల వంశీ, కోన ముక్తేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్విట్ ఇండియా ఉద్యమ వేడుకలు



అమలాపురం : అమలాపురంలో ఓఎన్ జిసి భారతీయ విద్యాభవన్స్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థ నందు బుధవారం ఉదయం క్విట్ ఇండియా ఉద్యమ ప్రారంభ దినోత్సవ వేడుకలను కో ఆర్డినేటర్ అండ్ డైరెక్టర్ అయ్యగారి అమ్మిరాజు అధ్యక్షతన సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి బి.ఎస్.రాధమ్మ ముఖ్య అతిథిగా విచ్చేఇ భారతదేశ విశిష్టత గురించి, దేశభక్తి గురించి వివరించారు.

దేశభక్తి కలిగి వుండాలని, చరిత్ర తెలుసుకోవాలని, అవి పోటీ పరీక్ష లకే కాక మన వ్యక్తిత్వ వికాసంకు మన అభ్యున్నతికి దోహద పడుతుందన్నారు. సెమినార్‌లో ఇంటర్మీ డియట్, డిగ్రీ, ఎంసిఎ, ఎంబిఎ, పిజి విద్యార్థినీ విద్యా ర్థులు పాల్గొన్నారు. పాల్గొన్న వి ద్యార్థులను ఉద్దేశించి సంస్థ డైరెక్టర్ అమ్మి రాజు మాట్లాడుతూ ఐక్య మత్యం తో క్విట్ ఇండియా ఉద్య మం సఫలమైందని, ప్రస్తుతం విద్యార్థు లు కూడా అందరూ ఐక్యమ త్యంతో ఉండాలన్నారు.

అనంతరం సెమినార్‌లో పాల్గొన్న వక్తల కు ప్రథమ బహుమతిగా 1500 రూపాయలు ఎ.సుధాకర్, ద్వితీయ బహుమతిగా 1000 రూపాయలు జివివిఆర్ లక్ష్మీదేవి, తృతీయ బహుమతిగా రూ. 500లు ఎం.ఆశాజ్యోతిలకు రాధమ్మ చేతులు మీదుగా బహుమతి ప్రధానం చేసారు.

ఈ కార్యక్రమంలో ఎ.బాలచందర్, డి.రవి, జి.శ్రీనివాస్, పి.లక్ష్మి, భావన తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్ సదస్సుకు గీతం ఫార్మశీ విద్యార్థులు



విశాఖపట్నం : ఈ నెల 10, 11 తేదీలలో సింగపూర్‌లో జరగనున్న 8వ అంతర్జాతీయ బయలాజికల్, బయో మెడికల్, మెడికల్ మరియు ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అంతర్జాతీయ సదస్సులో గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ విద్యార్థులు హాజరు కానున్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీలో ఎమ్.ఫార్మశీ కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థులు ఇ.అమూల్య, ఎమ్.శివశృతి, వి.కుందన, టి.ఎన్.ఎస్.ఎగ్నేస్, జి.అభిషిక్త పాల్గొని తమ అధ్యయన పత్రాలను సదస్సులో వివరించనున్నారని ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.గణపతి తెలిపారు. ముఖ్యంగా రోగి శరీరంలో అత్యంత వేగంగా కరిగిపోయే టాబ్లెట్లు, గ్యాస్ట్రో ఎటెంటివ్ డోసేజ్ విధానాలు అనే అంశం పై గీతం విద్యార్థులు డాక్టర్ ఆర్.సంతోష్‌కుమార్ నేతృత్వంలో జరిపిన అధ్యయన వివరాలను అంతర్జాతీయ వేదికపై వివరించే అవకాశం లభించిందని ప్రిన్సిపాల్ అభినందించారు. ఇది ఇతర విద్యార్థులకు స్ఫూర్తి కాగలదన్నారు.

**అంతర్జాతీయ వాణిజ్య విద్యలో పిహెచ్‌డి అడ్మిషన్లు**

గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి) పార్ట్ టైమ్ మరియు ఫుల్ టైమ్ పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోందని రీసెర్చ్ ప్రోగ్రామ్స్ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ ఆర్.వెంకటేశ్వర్లు తెలిపారు. అంతర్జాతీయ వాణిజ్యం, అంతర్జాతీయ బ్యాంకింగ్ మరియు ఫైనాన్స్, ఆపరేషనల్ రీసెర్చ్, గ్లోబల్ లాగిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై పరిశోధన జరపాలనుకునే వారికి ఈ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామన్నారు.

ఆసక్తి గలవారు ఈ నెల 14వ తేదీ లోగా దరఖాస్తులు అందజేయవలసి ఉంటుందని, అర్హతలు పరిశీలించిన అనంతరం ఈ నెల 21వ తేదిన రీసెర్చ్ అడ్మిషన్ టెస్ట్ మరియు వ్యక్తిగత ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశాలు కల్పిస్తామన్నారు. ఇతర వివరాలకు www.gsib.org ను రీసెర్చ్ అడ్మిషన్స్ ఛైర్‌పర్సన్ మొబైల్ నెంబర్ 9441354376 ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

## పినపళ్లలో పొలంబడి కార్యక్రమం

ఆలమూరు :- మండల పరిధి పినపళ్ళ గ్రామంలో బుధవారం మండల వ్యవసాయాధికారి కె.వి.ఎస్.రమేష్ కుమార్ పొలంబడి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకంపై రైతులక అవగాహన కల్పించి రైతులకు పొలంబడి క్షేత్రంలో పిలకలు తొలగింపు, ఆకులు కత్తిరింపు ప్రయోగాత్మకంగా చేసి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చిన్నం భువనేశ్వరి, ఎమ్.పి.ఈ.ఓ.పి. శ్రీలక్ష్మి, రైతులు జంగం రామారావు, చొడిశెట్టి సత్యనారాయణ, పెద్దిరెడ్డి దుర్గారావు, వి.వీరవెంకట్రావు, పెద్దిరెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ట్రేడ్ లైసెన్స్ లేకుంటే తప్పదు భారీ మూల్యం

సింహాచలం: మీరు వ్యాపారం చేస్తున్నారా..? ట్రేడ్ లైసెన్స్ లేదా..? అయితే ఇక భారీ జరిమానా చెల్లించక తప్పదు. అనుమతి లేకుండా వ్యాపారం చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. ఈ మేరకు చట్ట సవరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. గ్రేటర్ విశాఖ 72వ వార్డ్ లో ఉన్న దుకాణాల, కళ్యాణమండపాలు తదితర వ్యాపార సమస్థల్లో ట్రేడ్ లైసెన్స్ లు ఉన్నాయా లేవా అని విజిలెన్స్ అధికారి మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో జరిగాయి. వ్యాపారాల్లో 90శాతం అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. అనుమతి లేకుండా వ్యాపారం చేసే వారు అధికం. ఈ నేపథ్యంలో అక్రమార్కులపై కొరడా ఝుళిపించేందుకు అంతగా కోరలు లేని నిబంధనలను సవరించాలని నిర్ణయించారు. ప్రస్తుతం ట్రేడ్ లైసెన్స్ లేకున్నా.. అంత సీరియ్‌సగా పరిగణించడం లేదు. ఒకవేళ తనిఖీల్లో గుర్తించినా.. నామమాత్రపు జరిమానా విధిస్తున్నారు. సవరిత నిబంధనల్లో భాగంగా అనుమతి లేకుండా వ్యాపారం చేస్తే.. ట్రేడ్ లైసెన్స్ రుసుము అంచనా వేసి దానికి 100 శాతం అదనంగా జరిమానా వసూలు చేయనున్నారు. ఓ వైపు చర్యలకు శ్రీకారం చుడుతూనే.. సులభతరంగా లైసెన్స్‌లు జారీ చేయాలని నిర్ణయించారు. సిటిజన్ చార్టర్ ప్రకారం ప్రస్తుతం 90 రోజులుగా ఉన్న ట్రేడ్ లైసెన్స్ జారీ గడువును 30 పనిదినాలకు కుదించారు. రెన్యూవల్ చేసే సమయాన్ని 15రోజులకు తగ్గించారు. ట్రేడ్ లైసెన్స్ కోసం దరఖాస్తుల స్వీకరణ, జారీ అంతా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకువచ్చారు.

నిబంధనలనూ సరళతరం చేశారు. ఓనర్ షిప్ డాక్యుమెంట్ లేదా రెంటల్ అగ్రిమెంట్‌లో ఏదో ఒక ధృవీకరణతోపాటు.. గుర్తింపు కార్డు ఉంటే ట్రేడ్ లైసెన్స్ జారీ చేస్తారు. లెక్కలోకి రాని వాణిజ్య సముదాయాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ట్రేడ్ లైసెన్స్ రుసుము సక్రమంగా చెల్లించే వారికి ముద్ర రుణాల జారీలో ప్రాధాన్యం ఉంటుందని జీవీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. విజిలెన్స్ బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తాయి. ఏవైనా పొరపాట్లు జరిగాయని గుర్తిస్తే సంబంధిత అధికారులు, ఉద్యోగులపై చర్యలు తీసుకుంటారు.

ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టిసారించిన సంస్థ.. చెక్కు బౌన్స్ కేసుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని జీవీఎంసి నిర్ణయించింది. చెక్కు బౌన్స్ అయిన వారికి ముందు నోటీసులు జారీ చేసి అనంతరం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని నిర్ణయించామని ఆయన తెలిపారు .

## 2వడివిజన్‌లో పాటి సూరిబాబు నామినేషన్

కాకినాడ రూరల్ : కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలలో భాగంగా 2వ డివిజన్‌లో పాటి సూర్యనారాయణ నామినేషన్ వేశారు. బుధవారం స్థానిక గొడారిగుంట మదర్ థెరీసా నగరపాలకు ఉన్నత పాఠశాలలో రిటర్నింగ్ అధికారి ఎ.సింహాద్రికితన దరఖాస్తును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు,కాకినాడ మాజీ ఎమ్మెల్యే ,వైఎస్ఆర్‌సీపీ సిటీ కోఆర్డినేటర్ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి,తదితర పార్టీశ్రేణుల ఆశీస్సులు,స్థానిక పెద్దలు ,కులసంఘనాయకుల మద్దత్తు తనకు పూర్తిగా ఉందని ఆయన తెలిపారు.తన మద్దత్తుదారులతో భారీ మోటార్ సైకిల్‌తో దరఖాస్తు కేంద్రానికి చేరుకొన్నారు.



# పర్యాటకానికి కొత్త ఉత్సాహం











**మొదటిపేజి తరువాయి :**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలను నిర్వహించింది. ఎన్టీఆర్ మైదానంలో జరిగిన ఈ వేడుకలను గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అంతకు ముందు గిరిజన నృత్య ప్రదర్శనలను గవర్నర్, సీఎం తిలకించారు. గిరిజన యువతులతో కలిసి వారిద్దరూ ధింసా నృత్యం చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. కూచిపూడి నృత్యం తరువాత ప్రభుత్వం ధింసా నృత్యానికి ఆ స్థాయిలో ప్రచారం కలిపిస్తోందని చెప్పారు. దేశ, విదేశాల్లో ధింసా నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పర్యాటకానికీ సరికొత్త ఉత్సాహం ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా అరకుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలిపారు. అరకులో ఏడాదిలోగా రహదారులను విస్తరించి సుందరంగా తయారు చేస్తామన్నారు.అరకు ఎకో టూరిజం సర్క్యూట్ ను రూ.110కోట్లతో పూర్తి చేస్తామన్నారు. లంబసింగి, దల్లాపల్లిలో రిసార్టుల ఏర్పాటుకు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అరకులో బెలూన్ ఫెస్టివల్, వాటర్ ఫాల్, ఎల్లో ఫ్లవర్ ఫెస్టివల్స్‌ను ఏటా నిర్వహిస్తామన్నారు.

**ఆదాయపు పన్నుల పెంపునకు కృషి**

గిరిజన ప్రాంతాల్లో ఆదాయ వనరుల్ని పెంచేందుకు కసరత్తు చేస్తున్నట్లు సీఎం వెల్లడించారు. అరుకు కాఫీ, మిరియాల పంటల ద్వారా మంచి ఆదాయ వచ్చేందుకు అవకాశాలున్నాయన్నారు. ప్రకృతి సేద్యాన్ని బాగా విస్తరించేందుకు ఈ ప్రాంతంలో అవకాశాలున్నాయన్నారు. ఆర్గానిక్ ఆహార పదార్థాలకు ఎంతో ఆదరణ ఉందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుంటే ఆర్థికంగా గిరిజనులు బలపడేందుకు అవకాశం ఉందన్న సీఎం రూ.10వేల కనీస ఆదాయాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**ఎవరెస్టును ఎక్కడం గర్వకారణం**

విద్యార్థులు చదువు, క్రీడలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజన విద్యార్థులు ఎవరెస్టు ఎక్కడం ఎంతో గర్వకారణమన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. అరకును మెడికల్ అండ్ హెల్త్ హబ్‌గా తయారు చేస్తామన్నారు. అనారోగ్యం బారిన పడిన వారు ఈ ప్రాంతంలో నాలుగు రోజులు ఉంటే కోలుకునే అవకాశం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు.

***ప్రభుత్వ కృషి అభినందనీయం: గవర్నర్***

అరకు బ్రాండ్ ఇమేజ్ పెంచే దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషిని గవర్నర్ నరసింహన్ అభినందించారు. అరకులో నేచర్ క్యూర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. అరుకుకు నవ్య అరుకు అని పేరుపెట్టాల్ని అన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు నక్కా ఆనందబాబు, అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు, జడ్పీ ఛైర్ పర్సన్ లాలం భవానీ స్థానిక ఎమ్మెల్యే సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సోమ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రిలకు ఘనంగా వీడ్కోలు**

అరకులో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొని విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు ఎంఎల్‌సి పప్పల చలపతిరావు, శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు, వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఉడా వైస్ చైర్మన్ బసంత కుమార్, జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ తదితరులు ఘనవీడ్కోలు పలికారు.







శ్రీకాకుళం, పాతపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు మరియు స్థానిక ఎమ్మెల్యే కలమట, ఎమ్మెల్సీ శత్రుచర్ల, జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఓ





# డిప్యూటీ కలెక్టర్‌గా సింధు



విజయవాడ: బాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. విజయవాడలోని గొల్లపూడిలో ఉన్న ఏపీ భూ పరిపాలన (సీసీఎల్‌ఏ) కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న సింధు ఉద్యోగంలో చేరుతున్నట్లు సీసీఎల్‌ఏ ప్రధాన కమిషనర్ పునేఠాకు రిపోర్ట్ చేశారు. ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన సింధుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆమెను డిప్యూటీ కలెక్టర్‌గా నియమిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియామక పత్రాన్ని అందజేశారు.

# స్వాతంత్ర్యోద్యమ త్యాగఫలాలు కాంగ్రెస్ చలువే

## రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు



విశాఖపట్నం: స్వాతంత్ర్యోద్యమ త్యాగఫలాలు కాంగ్రెస్ చలువేనని ద్రోణంరాజు అన్నారు. 75వ క్విట్ ఇండియా డే సందర్భంగా నగర కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఉదయం రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు మాట్లాడుతూ నాడు దేశ వ్యాప్తంగా జరుగుతున్న అనేక ఉద్యమాలు ఒకే తాటిపైకి తీసుకు రావాలని గాంధీ మహాత్ముడు క్విట్ ఇండియా డే పిలుపునిచ్చారని అన్నారు. క్విట్ ఇండియా పిలుపుతో ఆంగ్లేయులు గడగడలాడారని చెప్పారు. స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశ అభివృద్ధికి కృషి చేసింది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. నేడు పరిపాలిస్తున్న నరేంద్ర మోడి ప్రజా స్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు.

భారత దేశాన్ని అభివృద్ధి రంగంలో పయనింపజేయాల్సింది పోయి ప్రతిపక్షాలను చీల్చడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, బెహరా భాస్కరరావు, సేవాదళ్ చైర్మన్ పెంటపల్లి సత్యనారాయణ, బమ్మిడి గంగాధర్, అఖిల భారత యువజన కాంగ్రెస్ ఎన్నికల అధికారి వేగి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు ఎం.సత్యనారాయణ రాజు, గొంపా గోవింద్, మల్లా ఈశ్వరరావు, వార్డు అధ్యక్షులు ఎర్రంశెట్టి శ్రీనివాస్, గౌరీ శంకర్, మధు, మైనారిటీ సెల్ ఛైర్మన్ హైదరాలీ సింఖా, నరేష్, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మహాత్ముని చిత్రపటంతో కొద్దిసేపు పాదయాత్ర చేశారు.

# ధోనీ, కోహ్లీ వల్లే అగ్రస్థానం



దిల్లీ: ఐసీసీ తాజాగా ప్రకటించిన టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాడు రవీంద్ర జడేజా బౌలర్, ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఎప్పట్నుంచో ప్రథమ స్థానంలో ఉన్న జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కి చెందిన షకీబ్ అల్ హసన్‌ను వెనక్కినెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు.

ఈ సందర్భంగా పలువురు సోషల్ మీడియా ద్వారా జడేజాకి అభినందనలు తెలిపారు. ట్విటర్ వేదికగా కెప్టెన్ కోహ్లీ శుభాకాంక్షలు తెలిపాడు. అనంతరం జడేజా ట్విటర్ ద్వారా ఒక ఫొటోని పంచుకుని అభిమానులకు, కుటుంబసభ్యులకు, బీసీసీఐ, ఐసీసీ, టీమిండియాకి ధన్యవాదాలు తెలిపాడు. ధోనీ, కోహ్లీ వల్లే నేను టెస్టుల్లో బౌలింగ్, ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకోగలిగాను అని పేర్కొన్నాడు.

భారత్-శ్రీలంక మధ్య చివరి టెస్టు ఈ నెల 12న ప్రారంభంకానుంది. ఐసీసీ విధించిన సస్పెన్షన్ కారణంగా జడేజా ఈ మ్యాచ్‌కి దూరమైన సంగతి తెలిసిందే.

# విద్యాధికుడు, వినయశీలుడు మాధవ్

- విద్యార్థి దశనుంచే ఉద్యమాలస్ఫూర్తి ప్రదాత
- తండ్రి అడుగుజాడలే తన రాజకీయాలకు ఒరవడి
- ఉత్తరాంధ్ర సంస్కృతి పరిరక్షణ కృషీవలుడు
- విద్యార్థి నాయకుడి నుంచి ఎమ్మెల్సీ వరకు మాధవ్ ప్రస్థానం



ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా ఎన్నికైన పోకాల వంశీ నాగేంద్ర మాధవ్ (పివిఎన్ మాధవ్) మాజీ రాజకీయ నాయకుడు, బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ అయిన పి.వి. చలపతిరావు పెద్ద కుమారుడు. మాధవ్ నిజాయితీకి, నిబద్ధతకు, కష్టపడే తత్వానికి మారుపేరుగా చిన్ననాటి నుంచే ఎదిగారు. చిన్నతనం నుంచే ఆయన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో చాలా చురుకుగా ఉండేవారు. విద్యార్థి దశనుంచే ఆయన అనేక సామాజిక, రాజకీయ కార్యక్రమాలు, ర్యాలీలు మరియు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనే వారు. ఏబీవీపీలో కూడా ఆయన పలు కీలక పదవులు నిర్వహించి వివేక్ 93, సీయల్ 94, చలో టీన్‌బిగా 94, నేతాజీ 96, అల్లూరి 96 తదితర కార్యక్రమాలను కళాశాల విద్యార్థులను చైతన్యపరిచి నిర్వహించారు. పలు నిర్మాణాత్మక కార్యక్రమాలలో పాల్గొనటంతో పాటు కార్పొరేట్ విద్య మరియు కళాశాల కాపిటేషన్ ఫీజులు తదితరములపై ర్యాలీలను కూడా నిర్వహించారు. ఆకస్మికంగా సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను సందర్శించి అక్కడి సౌకర్యాలను మెరుగుపరచేందుకు కృషి చేశారు. ఎస్‌సి, ఎస్‌టి, బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లకోసం పలు ఉద్యమాలు చేపట్టారు. ఉద్యమాల నిర్వహణలో భాగంగా పలు లాఠీచార్జిలకు గురవ్వడమే కాకుండా అరెస్టు కాబడి జైళ్లకు తరలించబడ్డారు. విద్యార్థి రాజకీయాలలో క్రియాశీలకంగా ఉంటూ ఉన్నత విద్యలో కూడా ఈయన రాణించారు. గుడిలోవ విజ్ఞాన విహార్‌లో 10వ తరగతి, శ్రీ కృష్ణ విద్యామందిర్‌లో 12వ తరగతి పూర్తి చేశారు. డాక్టర్ వివిఎస్ కృష్ణ కాలేజీలో బికాం., చేస్తూనే ఆయన ఎఐసిడబ్ల్యుఎఐను పూర్తి చేశారు. తరువాత ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి ఎంబిఎ చదివారు. పీజీ డీసీఎస్ మరియు పిజిడిఎఎస్ కోర్సులను ఏకకాలంలో పూర్తి చేశారు. విద్యాభ్యాసం తరువాత ఆయన సామాజిక నాయకుడిగా స్వదేశీ జాగరణ్ మంచ్‌లో ఫుల్ టైం కార్యకర్తగా చేరి ముంబయి, ఢిల్లీ, హైదరాబాద్ తదితర నగరాలలో పని చేశారు. ముంబయిలో ఉన్న సమయంలో అతను సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకుడు ప్రమోద్ మహాజన్ తరపున కూడా పని చేశారు. 2002లో నిర్వహించిన స్వదేశీ సందేశ్ యాత్ర కార్యక్రమంలో ఆయన మన రాష్ట్రం తరఫున కన్వీనర్‌గా వ్యవహరించి 25 రోజులపాటు రాష్ట్రం మొత్తం పర్యటించారు. 2005లో వందేమాతర ఉద్యమం 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా **'వందేళ్ల వందేమాతరం'** పేరున సోంపేట నుంచి తిరుపతి వరకు పలు ప్రజా సమావేశాలను, దేశభక్తి కార్యక్రమాలు, బహిరంగ సభలను నిర్వహించారు. 2003లో రాజకీయాలలో క్రియాశీలకంగా ప్రవేశించి భారతీయ జనతా యువ మోర్చాతో ముఖ్యమైన సభ్యులుగా వ్యవహరించారు. అప్పటి నుంచి 2007 వరకు బిజెవైఎం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా ఆయన పలు కార్యక్రమాలు నిర్వహించి బిజెపియొక్క యువ విభాగానికి చెందిన బిజెవైఎంను బలోపేతం చేసేందుకు కృషి చేశారు 2006లో మాధవ్ బిజెవైఎం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమితులై 2010 వరకు కొనసాగారు. ఆ సమయంలో ఆయన గోదావరి జలాలు, సామాజిక సంక్షేమ హాస్టళ్లు మరియు ఎస్సీ, బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్పులకై పోరాడారు. అనేక ర్యాలీలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. 2010 నుండి 2013 వరకు ఆయన బిజెవైఎం జాతీయ కార్యదర్శిగా పని చేశారు. విశాఖపట్నం ప్రాంతీయ రాజకీయాలలో కూడా ఆయన పలుకీలక పాత్రలు పోషించి వుడా వేలములు, యారాడ కొండ, గంగవరం ప్రాంతంలో భూ ఆక్రమణలు, దిబ్బపాలెం వాసుల స్థాన చలన సమస్యలు, ద్రవ్యోల్బణం, విశాఖకు ప్రత్యేక రైలు, భూ పట్టాల పంపిణీ, లోఓల్టేజి సమస్యలు, అక్రమ పార్కింగ్ ఫీజుల వసూళ్లు, ఎస్ఇజెడ్ సమస్యలు, కోస్టల్ కారిడార్‌కు వ్యతిరేకంగా పలు పట్టణ, గ్రామీణ సమస్యలపై పోరాడారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా విశాఖ నార్త్ నుంచి పోటీ చేసి ఓటమి చవిచూశారు. 2010 జనవరి 26న లాల్‌చౌక్, శ్రీనగర్‌లో జాతీయ జెండాను ఎగుర వేసేందుకు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. 2011 ఆగస్టు 9న రామ్‌లీలా మైదాన్ వద్ద లంచానికి వ్యతిరేకంగా ర్యాలీని నిర్వహించారు. 1962 చైనా యుద్ధంనకు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 2012 డిసెంబర్‌లో షాహిద్ శ్రద్ధాంజలి యాత్రను చైనా సరిహద్దుల్లో 15 రోజుల పాటు చేపట్టారు. పోలవరం డ్యామ్ సమస్యపై ఉద్యమించారు. రాష్ట్ర విభజన సమయంలో సమైక్యాంధ్రప్రదేశ్ కోసం పోరాడారు. విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ కోసం కూడా ఆయన పోరాడారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా బిజెపి తరపున పలు శిక్షణా కార్యక్రమాలను చేపట్టారు. ఆయన 100కు పైగా సెమినార్లు, నైపుణ్యాభివృద్ధి మరియు కెరీర్ కౌన్సెలింగ్ కార్యక్రమాలను ప్రజాప్రయోజనార్థం నిర్వహించారు.



ప్రస్తుతం ఆయన కోరమండల్ ఫెర్టిలైజర్స్ వర్కర్స్ యూనియన్ (సిఎఫ్ఎల్) గౌరవ అధ్యక్షునిగా, ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియాకు విశాఖపట్నం ఛాప్టర్‌కు చైర్మన్‌గా, బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మరియు బిజెపి శిక్షణా కార్యక్రమాల ఇన్‌ఛార్జి, అల్లూరి స్ఫూర్తి పరిరక్షణా సమితి, వివేక్ భారతి, నీలా సొసైటీ (రసాయనికి ఉత్పత్తుల మార్కెటింగ్ మరియు ప్రమోషన్) లకు ఫౌండర్, గుడిలోవ విజ్ఞాన విహార్ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, ఉత్తరాంధ్ర సంస్కృతి పరిరక్షణ వేదిక సభ్యులుగా పలు పదవులనలంకరించారు.

# ఎలాంటి సవాళ్లకైనా సైన్యం సిద్ధం: జైట్లీ

దిల్లీ: డోక్లాంలో చైనాతో ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో కేంద్ర రక్షణ, ఆర్థికశాఖ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ సైన్యం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యసభలో ఆయన ప్రసంగించారు. పొరుగు దేశాల నుంచి ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనే సత్తా భారత్‌కు ఉందని స్పష్టంచేశారు. దశాబ్దాలుగా దేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ ధైర్యంగా ముందుకు సాగుతోం దన్నారు. 1962లో చైనాతో యుద్ధం తర్వాత దేశ సైన్యం నిరంతరం సిద్ధంగా ఉండాలనే పాఠాన్ని నేర్చుకుందన్నారు.




# చైనాలో భారీ భూకంపం



బీజింగ్: చైనాలోని జింజియాంగ్ ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున భారీ భూకంపం సంభవించింది. భూకంపలేఖనిపై దీని తీవ్రత 6.3గా నమోదైంది. చైనా సరిహద్దు దేశమైన కజకిస్థాన్‌లో కూడా భూప్రకంపనలు నమోదయ్యాయి. మంగళవారం రాత్రి సుచువాన్ ప్రాంతంలో 7 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ భూకంపంలో సుమారు 13 మందికి మృతి చెందినట్లు భావిస్తున్నారు. మరో 60 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో 30 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు చైనా మీడియా వర్గాలు వెల్లడించాయి.

**ప్రకృతి అందాల్లో బందీలుగా వందలమంది..**

ప్రకృతి అందాలకు సిచువాన్ ప్రావిన్స్ ప్రసిద్ధి చెందింది. ఇక్కడ వివిధ వర్ణాల్లో కనువిందు చేసే సరస్సు అందాలను వీక్షించేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు తరలి వస్తుంటారు. భూకంపం సంభవించినప్పుడు ఈ ప్రాంతంలో 38,000 మంది పర్యాటకులు ఉన్నట్లు సమాచారం.

మరోపక్క విద్యుత్ లేకపోవడంతో ఆ ప్రాంతమంతా చీకటిగా మారిందని ప్రత్యక్షసాక్ష్యులు పేర్కొన్నారు. 600 మంది అగ్నిమాపక సిబ్బంది, సైనికులు ఘటనాస్థలాలకు చేరుకుని క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు చికిత్స నిమిత్తం తరలించారు. అదీకాకుండా ఇటీవల చైనాలో భారీ వర్షాలు కురిసి సిచువాన్ ప్రావిన్స్‌లోని చెంగ్డూ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోయారు.

**2008లో ఇక్కడే 70,000 మంది బలి..**

సిచువాన్ ప్రాంతంలో 2008లో 8 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ విపత్తులో దాదాపు 70,000 మంది ప్రాణాలు కోల్పోయారు. చైనా చరిత్రలోనే అత్యంత విషాదకరమైన భూకంపాల్లో ఒకటిగా దీనిని భావిస్తారు.



# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



హైదరాబాద్: మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఆబ్కారీశాఖ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ పిలుపు నిచ్చారు. రంగారెడ్డి జిల్లా గండిపేట లోని సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన అకున్ సబర్వాల్ మత్తుమందుల వల్ల కలిగే అనర్థాల వల్ల యువత ఏ విధంగా నాశనమవుతుందో విలువైన సూచనలు, సలహాలు అందించారు. మాదకద్రవ్యాలకు యువత విద్యార్థి లోకం దూరంగా ఉండేందుకు వారిలో అవగాహన కల్పిస్తున్నట్లు అకున్ తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com